ప్రజాశక్తి

మంగళవారం 17 జూన్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

మిర్చి సాగుకు రైతుల విముఖత

ధరల పతనంతో ప్రత్యామ్నాయం వైపు చూపు - పత్తి, జొన్న, మొక్కజొన్న వైపు మొగ్గు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో ఈఏడాది మిర్చి సాగుకు రైతులు విముఖత చూపుతున్నారు. ప్రత్యామ్నాయంగా పత్తి, జొన్న, మొక్కజొన్న సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దాదాపు నాలుగేళ్ల పాటు రైతులకు మద్దతు ధరలు రాలేదు. ఈ ఏడాది ధరలు భారీగా పతనమయ్యాయి. ప్రభుత్వం రూ.11,781 కంటే ధర తగ్గితే ఆదుకుంటామని చెప్పినా ఒక్క రైతును కూడా ఆదుకోలేదు. రైతులకు సాయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు మాటలకే పరిమితమయ్యాయి. 2019 నుంచి 2024 వరకు క్వింటాళ్ కనిష్టంగా రూ.18 వేలు, గరిష్టంగా రూ.28 వేల వరకు ధరలు లభించాయి. కానీ ఈ ఏడాది కనిష్ట ధర రూ.9 వేలు, గరిష్ట ధర రూ.13 వేలు మాత్రమే లభించినా మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకం ద్వారా ప్రభుత్వం రెతులను ఆదుకోలేదు. ఈ ఏడాది జనవరి నుంచి మే 15 వరకు ధరల్లేక రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులు పలుమార్లు ఆందోళనలు చేసినా ప్రభుత్వం స్పందించలేదు. పెట్టుబడులు భారీగా పెరిగి మరోవైపు ధరలు పడిపోవడంతో మిర్చి రైతులు ఈ ఏడాది భారీగా నష్టపోయారు. ఎకరాకు రూ.2 లక్షలకు పైగా పెట్టుబడి పెట్టిన రైతు సగటున రూ.లక్ష వరకు నష్టపోయారు. వ్యాపారులు సిండికేట్ అయి ధరలు తగ్గించినా యంత్రాంగం ప్రేక్షక పాత్ర పోషించింది. ఎగుమతులు లేవని సాకు చెప్పి ధరలు ▶ 2లో

జగన్ పర్యటనకు అనుమతి లేదు

వివరాలన్నీ ఇస్తే మరోసారి పరిశీలిస్తాం : పల్నాడు ఎస్పీ కె.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సత్తెనపల్లి నియోజకవర్గం రెంటపాళ్లలో వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం చేపట్టనున్న పర్యటనకు అనుమతులేమీ లేవని పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ప్రకటించారు. ఈ మేరకు నరసరావుపేటలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం విలేకర్లతో మాట్లాడారు. జగన్ పర్యటనపై వైసిపి సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి పోలీసు అనుమతి కోరినా పూర్తి సమాచారం ఇవ్వలేదని, ఏ సమాచారం ఇవ్వాలో తెలియజేసే పత్రాలను పోలీసు అధికారులు ఇచ్చినా వారు సమాచారం అందించలేదని చెప్పారు. ఎంతమంది జనం రావడానికి అవకాశం ఉంది? ఎంత మందికి ఏర్పాట్లు చేస్తున్నారు? బ్యారీకేడ్లు, ఇతర ఏర్పాటు సంబంధించి తీసుకుంటున్న చర్యలేమిటో వివరించలేదని చెప్పారు. కార్యక్రమానికి ఎవరు పూర్తి బాధ్యతలు తీసుకుంటున్నారు, వాహనాల వివరాలు అడిగామని చెప్పారు. నిబంధనల ప్రకారం పోలీసు శాఖ అడిగిన అన్ని పత్రాలూ ఇస్తే మరోసారి అనుమతిని పరిశీలిస్తామని తెలిపారు. మరోవైపు సత్తెనపల్లి డీఎస్పీ, సంబంధిత పోలీసు అధికారులు పూర్తిగా విచారణ చేపట్టారని, జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించనున్న రెంటపాళ్లకు వెళ్లే మార్గంలో అర కిలోమీటర్‌కు పైగా రోడ్డు మార్గం 10 అడుగులకు మించి లేదని, దీనివల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడే అవకాశం ఉందని ఎస్పీ అన్నారు. 30 వేల మందికి భోజనాలు ఏర్పాటు చేస్తున్నట్లు వైసిపి నాయకులు ఇచ్చిన సమాచారంలో ఉందని, అయితే తాము జగన్మోహన్‌రెడ్డి కాన్వాయ్‌తో పాటు 3 కార్లు, 100 మందిని మాత్రమే అనుమతిస్తామని చెప్పామని అన్నారు.

పల్నాడు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

అంగన్వాడీలకూ సంక్షేమ పథకాలు అమలు చేయాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నామ మాత్రపు గౌరవ వేతనం తీసుకుంటూ గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు విశేష సేవలు అందిస్తున్న అంగన్వాడీలకు రేషన్ కార్డులు మంజూరు చేసి తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయాలని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నరసరావుపేటలోని కలెక్టరేట్ వద్ద అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీలు నిరసన తెలిపి జిల్లా రెవెన్యూ అధికారికి, ఐసిడిఎస్ పీడీకి వినతి పత్రాలిచ్చారు. ఈ సందర్భంగా ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీలు, హెల్పర్లు, మినీ హెల్పర్లు పేద కుటుంబాలకు చెందిన వారని, గ్రామీణ ప్రాంతంలోనే వారు అందిస్తున్న సేవల నేపథ్యంలో మాతా శిశు మరణాలు 99 శాతం తగ్గాయని చెప్పారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదన్నారు. యూనియన్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మల్లీశ్వరి మాట్లాడుతూ అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని జారీ చేసిన సర్క్యులర్ అమలుకు నోచుకోలేదన్నారు. రూ.12 వేలలోపు ఆదాయం ఉన్న వారందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రభుత్వం నిర్ణయించిందని, అంగన్వాడీ వర్కర్‌కు రూ.11,500..., హెల్పర్, మినీ వర్కర్కు రూ.7 వేల గౌరవ వేతనం మాత్రమే ఇస్తున్నారని గుర్తు చేశారు. ఉద్యోగ విరమణ పొందిన వారికి పెన్షన్, రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు.

ఆధునీకరించక నీటి ఇక్కట్లు

- కాల్వల్లో తూటికాడ, గుర్రపుడెక్క, మట్టి మేటలు
- నిధులు మంజూరైనా నామమాత్రంగా పనులు
- పెదవడ్లపూడి వద్ద ఇంకా ప్రారంభం కాని ఎత్తిపోతల పనులు
- కాల్వలను పరిశీలించిన రైతు, కౌలురైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

పంట కాల్వలన్నింటినీ ఆధునికరించాలని, కాల్వల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్క, తూటికాడలను, మట్టి మేటలను తొలగించి చివరి భూముల వరకూ సకాలంలో సాగునీటిని అందించాలని రైతు, కౌలురైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఆయా సంఘాల నాయకులు పలు కాల్వలను సోమవారం పరిశీలించారు. పెదవడ్లపూడిలో హైలెవెల్ చానల్ వద్ద, మద్రాస్ కాలవ వద్ద పరిశీలన సందర్భంగా రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకర్ మాట్లాడుతూ ఉండవల్లి దగ్గర నుండి ప్రారంభమైన బకింగ్ హోమ్ కెనాల్ నిజాంపట్నం వరకు తెనాలి డెల్టా ▶ 2లో

ఇమ్మి నర్సింగ్ కాలేజీ ఎదుట రహదారిపై రాస్తారోకో చేస్తున్న బిఎస్సీ నర్సింగ్ విద్యార్థులు

హాల్ టిక్కెట్ల కోసం రాస్తారోకో

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బిఎస్సీ నర్సింగ్ విద్యార్థుల ఆందోళన

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ప్రాక్టికల్ పరీక్షలు రాయడానికి బిఎస్సీ నర్సింగ్ విద్యార్థులు రాస్తారోకో చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. కొద్దిసేపట్లో పరీక్ష మొదలవుతుందగా కూడా కాలేజీ యాజమాన్యం హాల్‌టిక్కెట్లు ఇవ్వకపోవడంతో మండల కేంద్రమైన ఫిరంగిపురంలోని ఇమ్మి కాలేజీ ఆఫ్ నర్సింగ్‌లో బిఎస్సీ నర్సింగ్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. తొలుత 12 మందికి హాల్‌టిక్కెట్లు రాకపోవడంపై బాధిత విద్యార్థుల ▶ 2లో

సూపర్-6లో ప్రతి పథకాన్నీ అమలు చేస్తాం : ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సూపర్-6లోని ప్రతి పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తల్లికి వందనం పథకాన్ని పారదర్శకంగా అమలు చేసిందని, చదువుకునే ప్రతి పిల్లవాడికి రూ.13 వేల చొప్పున అందించామని, రూ.2 వేలను పాఠశాల ▶ 2లో

అథ్లెటిక్స్‌లో ఎస్ఎస్ఎన్ విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈనెల 14, 15 తేదీల్లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీనియర్స్ అంతర్ జిల్లాల (పురుషుల) అథ్లెటిక్స్ - 2025 పోటీల్లో నరసరావుపేటలోని శ్రీ సుబ్బరాయ - నారాయణ (ఎస్ఎస్ఎన్) కళాశాల విద్యార్థులు పథకాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్.సుధీర్ సోమవారం తెలిపారు. కె.ప్రసన్న కుమార్ 100 మీటర్ల పరుగులో రజత పతకం, 110 మీటర్ల పరుగులో కాంస్య పతకం, సిహెచ్ వెంకట మారుతి గురుశంకర్ 400 మీటర్ల పరుగులో కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. వీరిని కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కపలవాయి విజయ్ కుమార్, సెక్రెటరి - కరెస్పాండెంట్, నరసరావుపేట మున్సిపల్ మాజీ చైర్మన్ నాగసరపు సుబ్బారాయ గుప్తా, జాయింట్ సెక్రెటరి ఊటుకూరి వెంకట అప్పారావు, పాలకవర్గ సభ్యులు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాససాయి, పీడీ డాక్టర్ యక్కల మధుసూదనరావు, అధ్యాపకులు అభినందించారు.

మిర్చి సాగుకు రైతుల విముఖత

(మొదటి పేజీ తరువాయి)

తగ్గించేశారు. అయితే ఈ ఏడాది కూడా భారీగా ఎగుమతి అవకాశాలు వచ్చినా చివరికి మిర్చిపై పురుగుమందుల అవశేషాలు అధికంగా ఉన్నాయని చైనా నుంచి తిప్పి పంపారు.

నిలకడగా మిర్చి ధరలు

గుంటూరు యార్డులో మిర్చి ధరలు నిలకడగా కొనసాగుతున్నాయి. గత సీజన్‌లో పలికిన ధరలే కొనసాగుతున్నాయి. వేసవి సెలవుల అనంతరం కొద్ది రోజులు క్వింటాళ్ రూ.500 నుంచి రూ.1000 పెరిగినట్టు కన్పించినా తిరిగి ధరలు యథాతథంగా కొనసాగుతున్నాయి. సోమవారం 54,117 టిక్కీలు రాగా పాత నిల్వలు కలిపి 51,956 టిక్కీలు అమ్ముడుపోయాయి. ఇంకా 6,027 టిక్కీలు నిల్వ ఉన్నాయి. నాన్ ఎసి కామన్ వెరైటీ కనిష్ట ధర క్వింటాళ్ రూ.9500, గరిష్ట ధర రూ.13,500 పలుకుతోంది. స్పెషల్ వెరైటీల్లో తేజ కనిష్ట ధర రూ.10 వేలు, గరిష్ట ధర రూ.14,200 పలికింది. బాడిగ, దేవనారు డీలక్స్ రకాలు కనిష్ట ధర రూ.10 వేలు, గరిష్ట ధర రూ.13 వేలు మాత్రమే పలికాయి. ఎసి కామన్ వెరైటీలు కనిష్ట ధర రూ.9800, గరిష్ట ధర రూ.13,800 పలకగా స్పెషల్ వెరైటీలు కనిష్ట ధర రూ.10 వేలు, గరిష్ట ధర రూ.14,500 పలికింది. బాడిగ రూ.10 వేలు, రూ.13,400 పలికినట్టు అధికారులు తెలిపారు. గత జనవరి నుంచి మే 15 వరకు స్వల్ప హెచ్చు తగ్గుదలతో ఇదే రీతిలో ధరలు కొనసాగాయి. ప్రస్తుతం జిల్లాలోని 130 కోల్డ్ స్టోరేజీల్లో దాదాపు 70 లక్షల మిర్చి బస్తాలు నిల్వలు ఉన్నాయి. గ్రామాల నుంచి వచ్చే సరుకు కంటే కోల్డ్ స్టోరేజీ నుంచి వచ్చే సరుకు ఎక్కువగా ఉంటోంది.

సూపర్-6లో ప్రతి పథకాన్నీ అమలు చేస్తాం : ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధికి కేటాయించి విద్యార్థులపైనే ఖర్చు చేస్తున్నామని చెప్పారు. ఈ పథకంపై వైసిపి విషం చిమ్మిందని, ఆ పార్టీ ఆరోపణలకు మంత్రి నారా లోకేష్ సవాలు విసిరినా వైసిపి నేతలు ఒక్కరూ నోరు మెదపలేదని విమర్శించారు. మరికొద్ది రోజుల్లో అన్నదాత సుఖీభవ పథకం నిధులు కూడా రైతుల ఖాతాకు జమ చేస్తామన్నారు. పొగాకు అమ్మకం జరగ లేదంటూ అలజడులు సృష్టించారని, గందరగోళ వాతావరణం సృష్టించడమే వైసిపి ఏజెండాగా మారిందని అన్నారు. సిఎం చంద్రబాబును కేంద్రమంత్రి పీయుష్ గోయల్ కలిశారని, పొగాకు రైతులను ఆదుకుంటామని ప్రకటించారని చెప్పారు. అయితే ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమాన్ని పక్కదోవ పట్టించే ఉద్దేశంతో వైసిపి అక్కసు వెళ్లగక్కుతోందన్నారు.

సారా రహిత జిల్లాగా పల్నాడును తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సారా రహిత జిల్లాగా పల్నాడును తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పిలుపునిచ్చారు. నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ పల్నాడు జిల్లా శాఖ, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ సోమవారం సమావేశమయ్యారు. సారా నిర్మూలనకు చేపట్టిన చర్యలను కలెక్టర్‌కు ఎక్సైజ్ అధికారులు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా నాటు సారా నిర్మూలనకు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు చేపట్టినట్టు చెప్పారు. నరసరావుపేట, క్రోసూరు, మాచర్ల, ఈపూరు పరిధిలో 28 గ్రామాలలో నాటు సారా గుర్తించగా, అందులో 12 'ఎ' కేటగిరి, 6 'బి' కేటగిరి, 10 'సి' కేటగిరి గ్రామాలు ఉన్నాయన్నారు. మొదటి దశలో 116 అవగాహన సదస్సులు నిర్వహించటతో పాటు, నాటు సారావల్ల కలుగు దుష్ప్రభావాలపై ప్రచార రథంపై ఊరురా ప్రచారం నిర్వహించామని, 2వ దశలో తనిఖీల ద్వారా సారా తయారీ విక్రయాలకు పాల్పడే 32 కేసులు నమోదు చేసి, 21 మందిని అరెస్టు చేసి 138 లీటర్ల నాటు సారా, 11,400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశామని వివరించారు. 19 పాత సారా కేసులో ఉన్న వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామన్నారు. మొత్తం 160 మంది బైండోవర్ చేశామన్నారు. కొత్తపుల్లారెడ్డిగూడెం, మోరసపెంట, హసనాబాద్, చింతల తండాలలో పోలీసు వారితో పాటు సారా పై దాడులు నిర్వహించి కార్డెన్ సర్చ్ చేసినట్లు ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. నాటు సారా సంబంధిత గ్రామాలలో అటవీ ప్రాంతాల్లో డ్రోన్ సాయంతో నిరంతర నిఘా ఏర్పాటు చేశామన్నారు. నాటు సారా తయారీలో ఉన్నవారికి బెల్లం సరఫరా చేసిన ఒక బెల్లం వ్యాపారిని అరెస్టు చేశామన్నారు. ఆయా ప్రాంతాల్లో నాటు సారా వత్తిగా బ్రతుకుతున్న వారికి చైతన్యం కల్పించి 57 మందిని గుర్తించామని, డిఆర్‌డిఎ సహకారంతో 23 కుటుంబాలకు రూ.29.40 లక్షల రాయితీ రుణాలు మంజూరు చేశామని అన్నారు. మార్పు వచ్చిన గ్రామాలపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నామన్నారు. సమావేశంలో గుంటూరు ఎక్సైజ్ డిసి కె.శ్రీనివాసరావు, అధికారులు సుధాకర్‌రెడ్డి, ఎం.రవి కుమార్‌రెడ్డి, పంచాయతీరాజ్, ట్రైబల్ అధికారులు, కె.మణికంత, జి.సూర్యనారాయణ, కె.రవీంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి కోసం రాయితీ రుణాలు మంజూరు పత్రాలు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ తదితరులు

ఆ డబ్బును ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలకు మళ్లిస్తారా?

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా తల్లికి వందనం పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయక పోవడం కూటమి ప్రభుత్వా వైఫల్యానికి నిదర్శనమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నవిత విమర్శించారు. పండరిపురంలోని సిపిఎం కార్యాలయంలో సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఒకటి నుంచి ఇంటర్ వరకు ఎంతమంది చదువుతుంటే అంతమందికీ తల్లికి వందనం పథకం కింద రూ.15 వేలు ఇస్తామనే హామీని కూటమి విస్మరించిందన్నారు. పాఠశాలల అభివృద్ధి కోసమంటూ ఒక్కో విద్యార్థికి రూ.2 వేలు కోత విధిస్తున్నారని, కార్పొరేట్, ప్రైవేటు సంస్థలకూ ఆ డబ్బును మళ్లిస్తారా? అని ప్రశ్నించారు. 300 యూనిట్ల విద్యుత్ వినియోగం దాటితో పథకాలు వర్తించవనే నిబంధనను చంద్రబాబు గతంలో వ్యతిరేకించాలని గుర్తు చేశారు. అర్హులను కుదించే నిబంధనలు ఎత్తేయాలని కోరారు. ఫీజురీయింబర్స్‌మెంట్ వస్తుందనే కారణంతో అనేక మందికి తల్లికి వందన పథకాన్ని వర్తింపజేయపోవడం సరికాదన్నారు. చదువురునే అందరికీ ఈ పథకం కింద ఆర్థిక సాయం అందించాలని కోరారు. సమావేశంలో శివగణేష్, రాజా, డి.పరశురాం, జి.కుల్వంత్ పాల్గొన్నారు.

హాల్ టిక్కెట్ల కోసం రాస్తారోకో

(మొదటి పేజీ తరువాయి)

సమాచారంతో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.పవన్‌కుమార్ సోమవారం ఉదయం కాలేజీ వద్దకు చేరుకుని వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ తమకు అటెండెన్స్ సరిగా లేదనే సాకుతో ఒక్కొక్కరికి రూ.20-30 వేల వరకు ఫైన్ వేశారని, వాటిని చెల్లిస్తేనే ప్రాక్టికల్ పరీక్షలకు పంపుతామంటున్నారని వాపోయారు. తమకు అటెండెన్స్ సరిపడా ఉందని, అయితే కాలేజీలో దాన్ని నమోదు సరిగా చేయని కారణంగా ఈ సమస్య తలెత్తిందని, ఫీజుల కోసమే ఇలా చేశారని, ఒకటి రెండు శాతం తగ్గినా రూ.10 వేలకుపైగానే ఫైన్ వేశారని ఆవేదనకు గురయ్యారు. కాలేజీ నిర్వహణ మొత్తం అస్తవ్యస్తంగా ఉందని, అధ్యాపకులు సరిపడా లేకపోవడంతో 4వ సంవత్సరం విద్యార్థులతో కొన్ని క్లాసులు చెప్పించి సిలబస్ అయిపోయిందంటున్నారని, ల్యాబ్, ఇతర కనీస సదుపాయాలు లేవని, హాస్టల్‌లో తాగునీటికీ ఇబ్బంది పడుతున్నామని వివరించారు. అయినా ఫీజులు మాత్రం వారిష్టమొచ్చిన రీతిలో భారీగా వసూలు చేస్తున్నారని చెప్పారు. ఈ వివరాలు తెలుసుకున్న అనంతరం ఎస్ఎఫ్ఐ నాయకులు కాలేజీ ప్రతినిధి శిరీషను సంప్రదించారు. అయితే ఆమె సరిగా సమాధానం చెప్పకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఆశ్రయించారు. స్టేషన్ నుండి ఒక కానిస్టేబుల్ కాలేజీకి వచ్చి కాలేజీ ప్రతినిధులతో మాట్లాడేందుకు వెళ్లారు. అయన ఎంతసేపటికీ రాకపోవడం, మరోవైపు పరీక్షకు సమయం దగ్గర పడుతుండడంతో విద్యార్థులు కాలేజీ ఎదుటే రహదారిపై రాస్తారోకోకు దిగారు. అరగంట తర్వాత సిఐ, ఎస్ఐ అక్కడికి చేరుకున్నారు. కాలేజీ ప్రతినిధులు, విద్యార్థులతో చర్చించారు. ఎట్టకేలకు 8.30 గంటల తర్వాత హాల్ టిక్కెట్లు ఇవ్వడంతో విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. అయితే ఫైన్ మాత్రం తర్వాతైనా చెల్లించాలంటూ విద్యార్థులతో రాతపూర్వక లేఖలు తీసుకున్నారు. ప్రస్తుతానికి గండం గట్టెక్కినా వచ్చేనెలలో నిర్వహించే ప్రధాన పరీక్షల హాల్ టిక్కెట్లప్పుడూ తమకు ఇబ్బందులు తప్పవేమోనని విద్యార్థులు కంగారు పడుతున్నారు.

ఆధునీకరించక నీటి ఇక్కట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఏరియాలో ఏడు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నదని చెప్పారు. బకింగ్ హామ్ కెనాల్, తెనాలి డెల్టా కాల్వల ఆధునీకరణకు రూ.కోట్లు మంజూరైనా పనులు మాత్రం నామమాత్రంగానే జరిగాయన్నారు. పంట కాల్వల్లో తూటికాడ, గుర్రపు డెక్క, మట్టి మేటల కారణంగా పూర్తిస్థాయిలో నీటి ప్రవాహం లేదని, వీటిని సత్వరం తొలగించాలని కోరారు. పెదవడ్లపూడి వద్ద హైలెవెల్ కెనాల్ ఎత్తిపోతల పథకానికి 2017లో టెండర్లు పిలిచారని, 2025 జూన్ నాటికి పనులు పూర్తి చేయాలని ఎపిఎస్ఐడిసి చెప్పినా ఇప్పటికీ పనులు జరగలేదని గుర్తు చేశారు. హై లెవెల్ ఛానల్ పై ఆధారపడి ఆరు మండలాల్లో 25,344 ఎకరాల సాగు భూమి ఉందన్నారు. ఖరీఫ్ నాటికి ఈ ఛానల్ ద్వారా ఆయా భూములకు సాగునీరు అందించాలని కోరారు. చిలువూరు- కొండూరు మధ్య పడిపోయిన కాల్వల డ్రాప్టలను పునర్ధరించాలని, తుమ్మపూడి వద్ద హెడ్ స్లూయిస్ నిర్మాణం పూర్తి చేయాలని, దుగ్గిరాల రేవేంద్రపాడు వద్ద పాడైన కాల్వల షటర్స్‌ను పునర్ నిర్మించాలని డిమాండ్ చేశారు. డిఆర్‌బిసి వాగులో తూటి కాడ, గుర్రపు డెక్కలతోపాటు మట్టి మేటలను తొలగించాలన్నారు.

రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివసాంబిరెడ్డి మాట్లాడుతూ గతేడాది రెండుసార్లు భారీ వర్షాలు రాగా పంట కాల్వలన్నీ ఎగదన్నడంతో పైర్లు దెబ్బతిన్నాయని చెప్పారు. వందేళ్ల క్రితం పెట్టిన లాకులు పలుచోట్ల కూలడానికి సిద్ధంగా ఉన్నాయని, పిడపర్రు లాకు పరిస్థితి రేపోమాపో అన్నట్లు ఉందని తెలిపారు. ఆరమండ స్లూయిస్ వద్ద లాకును తాత్కాలికంగా సిమెంట్ రాళ్లతో అడ్డంపెట్టి ఉంచారని, నీటి ప్రవాహం వస్తే అవి కొట్టుకుపోతాయని తెలిపారు. తుంగభద్ర సైడ్ ఛానల్ కింద దాదాపు 26 వేల ఎకరాలకు నీటి సమస్య ఏర్పడే పరిస్థితి ఉందన్నారు. గుంటూరు నల్ల డ్రెయిన్‌లో భారీ స్థాయిలో గుర్రపు డెక్క తొలగింపునకు నోచుకోలేదన్నారు. వీటిని ఎప్పుడు తీస్తారని ప్రశ్నించారు. కొలకలూరు వద్ద నంబర్ 2, 3 చానల్స్‌పై డ్రాప్స్ పడిపోయే దశలో ఉన్నాయని, వీటికి పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగమల్లేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జె.బాలరాజు మాట్లాడుతూ పెదవడ్లపూడి వద్ద రూ.15 కోట్లతో ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసినా పనులు ప్రారంభం కాలేదన్నారు. పూర్తిస్థాయిలో నీటి సామర్థ్యం ఉన్నప్పటికీ బకింగ్ హామ్ కెనాల్ ఆధునికరణకు నోచక సాగునీటి ఇబ్బందులు వస్తున్నాయని చెప్పారు. దుగ్గిరాల, ఈమని లాకులు పాడైపోయి పొలాల్లోకి అనవసరంగా నీరు వస్తోందని, చివరి భూములకు మాత్రం నీరు అందడం లేదని తెలిపారు. ఈ అంశాలన్నింటిపై ప్రభుత్వం సత్వరం చర్యలు చేపట్టాలని కోరారు. పరిశీలనలో నాయకులు డి.వెంకటరెడ్డి, కె.మాధవరెడ్డి, బి.సత్యమారెడ్డి, జి.మాధవరెడ్డి, ఎస్.రామిరెడ్డి, పి.ప్రకాష్‌రెడ్డి, సిహెచ్.సాంబిరెడ్డి, ఇ.మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూమి ఆక్రమణల తొలగించాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : వినుకొండ పట్టణం గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆక్రమణలకు అడ్డుకట్ట వేసి కళాశాల స్థలాన్ని కాపాడాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మహంకాళి సుబ్బారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కు, ఎంపి లావు శ్రీకష్ణ దేవరాయలకు వేరు వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ కళాశాల ఆస్తులను కాపాడాలని విద్యార్థులు ధర్నాలు చేసినా అధికారులు పట్టించుకోలేదన్నారు. 2021లో వైసిపి నాయకులు రాజకీయ బలంతో ఆక్రమ చేసేందుకు ప్రయత్నించారని అప్పటి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టారని, 38 ఎకరాలు కళాశాల భూమి ఉండగా రికార్డులు తారు మారు చేసి నకిలీ పత్రాలు సృష్టించి నాయకులు నేడు అదే భూమిని కాజేసేందుకు కోర్టుకు వెళుతున్నారని వివరించారు. దీనిపై హైకోర్టులో పిల్ వేయగా 4 ఏళ్ల పాటు కోర్టు పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాల భూమి 38 ఎకరాలు ఉందని తేలిందని, వినుకొండ రెవెన్యూ అధికారులు ఆక్రమదారులకు ఏకపక్షంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో సమస్య పరిష్కారం కాలేదని చెప్పారు. కళాశాల భూములను వెబ్ ల్యాండ్ నందు కొనుగోలు కింద నమోదు చేశారన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకొని ఆక్రమణలను తొలగించాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట మొకరిల్లి నిరసన తెలిపారు.

టిడిపి మార్కాపురం నియోజకవర్గ పరిశీలకునిగా కనుమూరి బాజిచౌదరి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గ టిడిపి పరిశీలకునిగా నకరికల్లు మండలం కుంకలగుంటకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు కనుమూరి బాజి చౌదరి నియమితులయ్యారు. ఈ మేరకు టిడిపి రాష్ట్ర కేంద్ర కార్యాలయం నుండి సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. బాజి చౌదరి గతంలో నంద్యాల జిల్లా బనగానపల్లి నియోజకవర్గ పరిశీలకునిగా పనిచేశారు. రైల్వే బోర్డు మెంబర్‌గా పని చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

మరొకరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి - తెనాలి

ట్రాక్టర్లు ఓవర్ టెక్ చేయబోతూ వెనుక నుంచి ఢీకొన్న ఘటనలో బైక్ పై ప్రయాణిస్తున్న వారిలో ఒకరు మృతి చెందగా, మరొకరు గాయపడ్డారు. సేకరించిన వివరాల ప్రకారం ఇస్లాం పేటకు చెందిన బూదాటి వెంకటేష్(35), యామిని ఎన్ఫీల్డ్ వాహనంపై తెనాలి నుంచి విజయవాడ వైపు వెళుతున్నారు. వివిఎస్సార్ కళాశాల సమీపంలో ముందు వెళ్తున్న ట్రాక్టర్ ను దాటాబోయి వెనుక నుంచి ఢీకొట్టారు. ప్రమా దంలో వెంకటేష్ కు తీవ్ర గాయాలు కాగా అతనిని వైద్యశాలకు తరలించారు. అప్పటికే వెంకటేష్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. బైక్‌మీద వెంకటేష్ వెనుక కూర్చుని ఉన్న యామినికి తీవ్ర గాయాలు కావడంతో పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్య శాలలో చికిత్స పొందుతుంది. మృతిచెందిన వెంకటేష్ తెనాలి జిల్లా వైద్యశాల డయాలసిస్ విభాగంలో పనిచేస్తున్నాడని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. రూరల్, టూ టౌన్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

గుర్తు తెలియని మృతదేహం కలకలం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి ప్రాంతంలో వరుస మరణాలు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇటీవల కాలంలో వెండి బట్టి నిర్వాహకుడు ఉరి వేసుకున్న ఘటన, తండ్రి మరణాన్ని తట్టుకోని కూతురు గంగానమ్మపేటలో భవనంపై దూకి మృతి చెందిన ఘటన, వార్ఫ్ రోడ్డులో ఓ దుకాణం ఎదుట యాచకుడి అనుమానాస్పద మృతి, లాంటి వరుస ఘటనలు తెనాలి ప్రాంత ప్రజలకు వణుకు పుట్టిస్తున్నాయి. తాజాగా సోమ వారం తెనాలి మండలం సంఘం జాగర్ల మూడి మద్రాసు కాల్వలో ఓ మృతదేహం కల కలం రేపింది. సుమారు 45 నుండి 50 ఏళ్లమధ్య వయసున్న మృత దేహాన్ని కాల్వలో గమనించిన స్థానికులు సోమవారం పోలీ సులకు సమాచారం అందించారు. మృతుడు శరీరం మీద నిలువుచారలు చొక్కా, లుంగీ ఉన్నట్లు తాలూకా ఎస్సై కె ఆనంద్ తెలిపారు. సంగం జాగర్లమూడి విఆర్‌ఓ బి సునీల్ కుమార్ సమక్షంలో మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కేసు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో ప్రైవేట్ ఉద్యోగి ఆత్మహత్య

ప్రజాశక్తి - తెనాలి

ఆర్థిక ఇబ్బందులు తాళలేక ప్రైవేటు ఉద్యోగి రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం పట్టణ చినరావూరుకు చెందిన యడ్ల నాగవెంకట మల్లేశ్వరరావు(46) బీఎస్ ఎన్ఎల్‌లో ప్రవేటు ఉద్యోగం చేస్తున్నాడు. ఆది వారం రాత్రి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. సోమవారం ఉదయం వైకుంఠపురం నుండి చినరావూరు స్టేషన్ మధ్య పట్టాలపై అతడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. సమాచారం అందుకున్న జీఆర్పీ పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్టు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందని, కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటాద్రిబాబు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

రివర్స్ చేస్తుండగా కాలువలోకి దూసుకెళ్లిన బస్సు

ప్రజాశక్తి - తెనాలి

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును రివర్స్ చేస్తున్న సమయంలో డ్రైవర్ అజాగ్రత్త కారణంగా కాలువలోకి జారిపోయింది. సేకరించిన వివరాల ప్రకారం రూరల్ గ్రామం అంగలకు దురు పెట్రోలు బంకు వద్ద ప్రైవేటు ట్రావెల్స్‌కు చెందిన ఎలక్ట్రిక్ బస్సు వచ్చింది. హైదరాబాద్ ట్రిప్‌కు వెళ్లి వచ్చిన బస్సును రివర్సు చేస్తున్న మయంలో డ్రైవర్ అజాగ్రత్తతో నియంత్రణ కోల్పోయాడు. ఫలితంగా బస్సు బంకు ఎదురు ఉన్న తెనాలి-గుంటూరు రహదారిని దాటుకుని పక్కనే ఉన్న డ్రెయినేజిలోకి వెళి పోయింది. దీంతో రహదారిపై పెద్ద ఎత్తున వాహనాలు నిలచి పోయాయి. స్థానికులు క్రేన్‌ను తెప్పించి బస్సును వెనక్కు లాగించారు. ఎవరికి ఎలాంటి ప్రమాదం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

చోరీ కేసుల్లో ఒకరికి జైలు

ప్రజాశక్తి - తెనాలి

దొంగతనం కేసులో నిందితునికి ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. పోలీసులు తెలిపిన వివరాల

ప్రకారం కొల్లిపర మండలం హనుమాన్ పాలెం గ్రామానికి చెందిన మర్రి వెంకయ్య అలియాస్ వెంకటేశ్వర్లుపై నేర నిరూపణ కావటంతో తెనాలి రెండవ అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ బి రాజశేఖర్ ఆరు నెలలు జైలు శిక్ష విధించారు. వివరాల్లోకి వెళితే 2021లో కొల్లూరు శివాలయం వీధి నివాసి నంబూరి మధుసూదన్ రావు కొత్త ఇంటిని నిర్మించుకుని అదే రోజు రాత్రి 11 గంటలకు గృహప్రవేశం చేసి, ఇంటిలో పూజలు ముగించి బంధువులతో ఆరోజు రాత్రి ఆ ఇంట్లో నిద్ర పోయినారు. గృహప్రవేశానికి వచ్చిన ఆయన అక్క పొన్నూరు కి చెందిన సంకాల లక్ష్మీ సుకన్య తన నగలను బ్యాగులో పెట్టి కుర్చీలో ఉంచి నిద్రపోయింది. తెల్లవారు జామున ఐదు గంటలకి నిద్రలేచి చూడగా బ్యాగ్ తో పాటు నగలను ఎవరో దొంగిలించారు. ఈ విషయాన్ని కొల్లూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటికి యస్ యస్. ఐ ఉజ్వల్ కుమార్ కేసు నమోదు చేశారు. విచారణ ప్రారంభించారు. ముద్దాయి మర్రి వెంకయ్యను అరెస్ట్ చేసి రూ.7.40 లక్షల విలువైన నగల్ని స్వాధీనం చేసుకుని కోర్టు హాజరు పరిచారు. కేసు విచారణలో నేరం రుజువు కావటంతో తో నిందితునికి శిక్ష ఖరారు చేశారు. సీనియర్ ఏపీపి పరిశపోగు సునీల్ కుమార్ ప్రాసిక్యూషన్ తరపున వాదించారు.

LOST OF PASSPORT

I, Subhashkara Reddy Manthu, S/o late. Lakshmi Reddy Manthu, R/o Flat No. 304, G7 Heights, Beside Indian Bank, Kunchanapalli, Tadepalli Municipality, Guntur District.

have lost my original Passport bearing No.**P/IND/A2146035** (25-09-1996 Issued and 24-9-2006 Exipired), while I am travelling from My home Kunchanapalli to my office, Benz circle, Vijayawada on 26-05-2025. If anybody found ple ase Inform **Cell No. : 99638 97333**

దస్తావేజులు పోయినవి

దూదేకుల కమాల్ సాహెబ్ తండ్రి ఖాసీం సాహెబ్ కరాలపాడు అను నా యొక్క ల్యాండ్ డాక్యుమెంట్ నెంబర్ 1064/1985 పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రర్ ఆఫీస్ వారిచే రిజిస్టర్ కాబడిన ల్యాండ్ పత్రాలు ది.16-06-2025న కరాలపాడు గ్రామం నుండి పిడుగురాళ్ల పట్టణంలోని సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం వద్దకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా మార్గమధ్యలో పడిపోయినవి. కావున మీకు ఎవరికైనా సదరు ల్యాండ్ డాక్యుమెంట్ నెంబర్ 1064/1985 పత్రాలు దొరికినయెడల ఈ క్రింది ఫోన్ నెం. 7382404961 ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.

GENERAL NOTICE

IN THE COURT OF THE PRL.DIST.JUDGE : GUNTUR

G.W.O.P. No. 544 / 2025

Between:

Cheedella Venkata Lakshmi Kalpana, wife of late Venkata Giridhar,R/o. Flat No.201, Lakshmi Priya Enclave, beside Army Recruitment Office, Syamala Nagar, Guntur City, Guntur Dist. ....Petitioner

And

Nill ....Respondents

పై నెంబర్ ఓ.పి.లోని పిటీషనరు తన మైనరు కుమార్తె అయిన చీదెళ్ళ వెంకట లక్ష్మీ ప్రఖ్య యొక్క విద్యా బుద్ధులు, బాగోగులు, పోషణ వగైరాల కొరకు మైనరు తాలూకు అనిర్దిష్టపు, అవిభాజ్యపు సగభాగం లీజుకు ఇచ్చుటకొరకు పర్మిషన్ కోరుచూ దాఖలు చేయగా సదరు పిటీషను పై ఎవరికైనా అభ్యంతర ములు వగైరా ఉంటే తెలుపు కొనవలసినదిగా కోరుచూ శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం **ది.02-07-2025**కి వాయిదావేశారు. కావున ఆక్షేపణలు ఉన్న వారు వాయిదా రోజున **ఉ.గం.10-30ని.**లకు పైకోర్టువారి యెదుట హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకొన వలసినదిగా తెలియజేయడమైనది.

Schedule: Guntur Dt., & Sub.Dt., Guntur Municipal Corporation Area, Guntur City, Sangadigunta, Lanchester Road, Municipal Old Ward No.14, New Ward No.15, Block No.11, Town Survey No.677 out of Ac.1.11283sq.ft., an extent of 751 sq.yds or 627.92 sq.mts of vacant site bearing Municipal Door No.19-7-690 and Asst.No.27665, Present Asst.No. 1021177563 bounded by: **East:**Property belonging to Deccan Press.103.0Ft. **South:**Property of Cheedella Venkata Lakshmi Kalpana etc. 48.6Ft. **Ag.East:** Property of Cheedella Venkata Lakshmi Kalpana etc. 61.0 Ft., **Ag.South:** Property of D.Venkaiah. 48.6 Ft. **West :** Property of Cheedella Veera Sankara Rao.76.0Ft. **North:**Property of Cheedella Venkata Lakshmi Kalpana etc. 68.9Ft. **Ag.West:** Property of Cheedella Venkata Lakshmi Kalpana etc. 88Ft. **Ag.North:** Lanchester Road. 28.3Ft. Within the above an extent of 751sq.yds or 627.92sq.mts of vacant site only. (This property corresponds to 'C' schedule of Doc.No.8746/2003 of S.R.O. Guntur).

లంకా విజయ్‌కుమార్, లంకా వంశీకృష్ణ,
పిటీషనర్ తరపు అడ్వకేట్స్, రవీంద్రనగర్, గుంటూరు, సెల్ : 9030595227

దస్తావేజులు పోయినవి

గుంటూరుసిటీ, నల్లచెరువు, ఇందిరాగాంధీ నగర్ 2వ లైను, డోర్ నెం. 24-13-41/ఎ,, టి.ఎస్.నెం. 658/1, ప్లాటునెం.382, చ.గ. 186లు. ఇందులో పడమర భాగం 98 చ.గ. ఉప్పు సుజాత, D/o. ఉప్పు బాలరాజు గారి వద్ద ది. 10-11-2022వ తేదీన స్టాంపు నెం. D.C. 442378 అను నెంబరు గల 100 స్టాంపు మరియు Y382440, Y382441 అను నెంబరు గల 50 స్టాంపు మరియు 08AB611722, 08AB611723 అను నెంబరు గల 10 స్టాంపులు వున్న విక్రయ స్వాధీన అగ్రిమెంటును సంకా నారాయణ S/o సంకా బాలిశెట్టి అనే వారికి విక్రయించినారు. షెడ్యూల్ ప్రకారం మిగిలిన తూర్పు భాగం 88 చ॥గ॥ ఖాళీ స్థలాన్ని ది. 2-10-2020న ఉప్పు సుజాత, D/o. ఉప్పు బాలరాజు గారి వద్ద నుండి తల్లం నాగేశ్వరరావు S/o తల్లం సత్యనారాయణ అను నేను కొనుగోలు చేసినాను. దీనికి సంబంధించిన అగ్రిమెంటు స్టాంపు పేపర్లు ది.5-6-2025వ తేదీన నగరంపాలెం, మూడుబొమ్మల సెంటర్ వద్ద జిరాక్స్‌కు వెళ్ళుతుండగా మార్గమధ్యలో జారిపోయినవి. ఈ అగ్రిమెంటు పేపరు ఎవరికైనా దొరికిన యెడల క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

తల్లం నాగేశ్వరరావు,
సెల్ : 8019112468

మహారాజ శ్రీ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు. నంద్యాల

C.C. No.1509/ 2018

D.ముజ్ బుల్ రెహమన్. ...ఫిర్యాదుదారుడు

-V/S-

సాయి మారుతి కాటన్ ట్రేడర్స్ రిప్రజెంటెడ్ బై ఇట్స్ ప్రొప్రైటర్ జి రాంబాబు C/O శ్రీ వెంకట సంతోషం జిన్నింగ్ మిల్, ఇటుకూరు రోడ్డు, సంగడిగుంట, గుంటూరు పోస్ట్, సిటీ & జిల్లా ఆంధ్రప్రదేశ్.

...ముద్దాయి

ముద్దాయికి సమన్లు

పై నెంబరు కేసులో ముద్దాయి అయిన నీపైన, పైన కనపరచిన ఫిర్యాదుదారుడు సెక్షన్ 138 మరియు 142 క్రింద, చెక్కు బౌన్స్ కేసును దాఖలు చేసియున్నాడు. పై కేసునందు కోర్టువారు ముద్దాయి అయిన నీకు, నీవున్న అడ్రస్సుకు సమన్లు ఎన్నిమార్లు పంపించినను, నీవు ఉద్దేశ్య పూర్వకముగా తీసుకొన కుండా ఉన్నావు. కావున పై కేసు నందు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టువారి ఎదుట 25.06.2025 వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల కేసును నీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది. (కోర్టువారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేదీ. 25-06-2025

ఇట్లు
A. **శ్రీనివాసరెడ్డి**,
పిర్యాదు తరపున అడ్వకేటు,
నంద్యాల

మహారాజశ్రీ సివిల్‌జడ్జి వారి కోర్టు (జూనియర్ డివిజన్), పిడుగురాళ్ళ.

ఓ.యస్.నెం. 139/2023

బిట్వీన్ :

పఠాన్ బాజీ ....వాది

మరియు

కొండిపర్తి సురేష్ ... ప్రతివాది

టు :

ప్రతివాది : కొండిపర్తి సురేష్, తండ్రి : పురుషోత్తం, వయస్సు 29 సం॥లు, పిడుగురాళ్ళ పట్టణం మరియు మండలం. ఇప్పుడు డోర్ నెం.22-6-118 వద్ద నివసిస్తున్నారు. రజకవీధి, లాలాపేట, గుంటూరు పట్టణం మరియు జిల్లా.

పై నెంబరు దావాను వాది మీపై బాకీ వసూలు నిమిత్తం దావా వేసివున్నాడు. మీరు ఉద్దేశ్య పూర్వకంగా దావా సమన్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియ పరచటమైనది. పైన తెలిపిన దావాలో మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనుటకు కోర్టువారు ది. 24-6-2025 తేదీన వాయిదా వేసివున్నారు. వాయిదా రోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షంగా తీర్మానించబడునని తెలియపరచడమైనది.

వాయిదాతేది : 24-6-2025

బి.అచ్చారావు,
వాది తరపు న్యాయవాది,
తేది: 19-1-2025 **పిడుగురాళ్ళ.**
పిడుగురాళ్ళ

మహారాజశ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)వారి కోర్టులో

ఇ.పి. 166/24 ఓ.యస్. 94/2020

బిట్వీన్ :

పోగుల వెంకటేశ్వరరావు ..... పిటీషనరు/డిహెచ్ఆర్

మరియు

జాగర్లమూడి రవీంద్రనాథ్ ...రెస్పాండెంటు/జెడిఆర్.

టు,

జాగర్లమూడి రవీంద్రనాథ్, తండ్రి సాంబశివరావు, వయస్సు 48 సం॥లు, బిజినెస్, నివాసం డోరు నెం.9 - 17-3/ఎ, నిడుబ్రోలు గ్రామము, పొన్నూరు మం. గుంటూరు జిల్లా.. పొన్నూరు డి.యం.సి.

పై నెంబరు ఎగ్జిక్యూషన్ పిటీషన్ ను రిజిష్టరు దస్తావేజు కొరకు ఇ.పి. దావా షెడ్యూల దాఖలా ఆస్తికి సంబంధించి దాఖలు చేసియున్నారు. ఇ.పిలో మీరు రెస్పాండెంట్/ జెడిఆర్ అయి వున్నారు. మీకు ఎన్ని పర్యాయాలు నోటీసులు పంపిననూ మీరు ముట్ట నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు ఈ నోటీసు ద్వారా మీకు తెలియజేయడమైనది. పై నెంబరు ఇ.పి. పిటీషన్ వాయిదా ది. 01-7-2025న అయివున్నది. కావున పై తెలిపిన తేదీన మీరు పై కోర్టువారి ఎదుట వాయిదా రోజున ఉదయం 10-30 గంటలకు మీరు స్వయముగా గానీ, లేక ప్లీడరు ద్వారా గానీ పైకోర్టువారి యెదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని యెడల మీపరోక్షమందు తీర్మానించెదరని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 01-7-2025.

ఆర్.ఎన్. వంశీకృష్ణ
బి.ఎల్.కోటేశ్వరరావు
డిహెచ్ఆర్ తరపు న్యాయవాదులు,
సత్తెనపల్లి. సెల్ : 9299887775

Before the Honourable District Consumer Redressal Commission-1, Visakhapatnam

EA No. 37/2025 in CC No. 9/2024

Between

Bhagavathula Sankara Rao
Visakhapatnam, ... Complaintant

And

K. Durga Dinesh, Proprietor ...Opp. Party
M/s. KVR Engineering Works,
Etukuru Road, Guntur - 522004

K. Durga Dinesh, Proprietor ...Opp. Party
M/s. KVR Engineering Works,
24-37-66, Sampath Nagar, Guntur - 522004, GST No.37EQSPK7001R1ZZ.

NOTICE

పై కేసుకు సంబంధించి గౌరవ న్యాయస్థానం వారు ఇందలి కంప్లైనెంట్ అయిన భాగవతుల శంకర రావు గారికి, రిఫండ్ ఎమౌంట్ (20-09-2023 నుండి 18-03-2025 వరకు 9% వడ్డీ) నష్ట పరిహారము మరియు ఖర్చులు నిమిత్తం 4,23,790/- చెల్లించాలని ఇందలి ఆపోజిట్ పార్టీవారిని తేదీ 23-01-2025న గౌరవ న్యాయస్థానం వారు ఆదేశించడమైనది. నాటినుండి ఈ విషయమై మీకు పలు ధపాలు నోటీసులు ద్వారా తెలియచేసినప్పటికీ మీరు ఉద్దేశపూర్వకంగా తిరస్కరించిన దరిమిలా పై కేసుకు సంబంధించిన తీర్పు ఎగ్జిక్యూషన్‌లో భాగంగా ఇ.ఎ. నం. 37/2025 ద్వారా కూడా మీకు నోటీసులు పంపిననూ, వాటిని కూడా ఉద్దేశపూర్వకంగా తిరస్కరించిన కారణంగా ఇ.ఎ. నంబంధించిన వాయిదా తేదీ 23-06-2025న ఉన్న కారణంగా మీరు ఆరోజున గౌరవ న్యాయస్థానం వారి ముందు ఉదయం 10 గంటలకు మీరు గాని, లేదా మీ వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలను, అభ్యంతరాలను ఉన్న యెడల గౌరవ కోర్టువారికి తెలియ జేసుకొనవచ్చును. లేనిఎడల పై కేసు మీ పరోక్షమున తీర్మానము అగునని ఇందు మూలముగా గౌరవ కోర్టువారు పత్రికా ముఖంగా ఉత్తర్వులు ద్వారా తెలియ చేయడమైనది.

By the order of the Court
Alamuru Aparna
Advocate, Visakhapatnam

BEFORE THE HON`BLE DEPTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ELURU, ELURU DIST

I.A.No. 3/2024 in

A.A.C.F.No. 34/2024

Between:

Margadarsi Chit Fund (P) Limited, Eluru Br
.....Petitioner/Disputant

And

Vempati Nagi Reddy And Others
.....Respondents/Opponents

Op2/ Respondent 1: Veerla Srinivas,
S/o Veerla Ramulu, Hindu, Male, a/a 39 Years.
Occ: Business, Prop: M/s. Srinivasa Enterprises,
Opp: S.B.I. Chittugunta, Guntur.
R/o.F.No: H-1, Sai Villa Apartment, S.B.I. Building, Chittugunta, Guntur, Guntur Dist.

పై నెంబరు దావాలో వాదికి రావలసిన బాకీ రాబట్టుకునేందుకు గాను, మీ పై దావా దాఖలు చేసియున్నారు. పై దావాలో మీరు అపోనెంట్స్ అయి ఉన్నారు. మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.24-06-2025 న తేదికి** వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో సదరు దావా మీకు పరోక్షంగా తీర్మానించబడును.

ఫోర్ మెన్/బ్రాంచ్ మేనేజర్
డిస్ప్యూటెంట్ కంపెనీ, ఏలూరు, ఏలూరు జిల్లా

BEFORE THE HON`BLE DEPTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ELURU, ELURU DIST

I.A.No. 6/2024 in

A.A.C.F.No. 82/2020

Between:

Margadarsi Chit Fund (P) Limited, Eluru Br
.....Petitioner/Disputant

And

Gudipati Ravi Kumar And Others
.....Respondents/Opponents

Op7: Bandi Rajesh Reddy,
S/o B. Atchireddy, Hindu, Male, a/a 36 Years.
W/as Jr. Asst., O/O Dy. Director of Fisheries,
Collectorate Compound, Guntur.
R/o.D.No: 26-38-59, 15th Lane, 31 Cross Road, A.T.Agraharam, Guntur, Guntur Dist.

పై నెంబరు దావాలో వాదికి రావలసిన బాకీ రాబట్టుకునేందుకు గాను, మీ పై దావా దాఖలు చేసియున్నారు. పై దావాలో మీరు అపోనెంట్స్ అయి ఉన్నారు. మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.24-06-2025 న తేదికి** వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో సదరు దావా మీకు పరోక్షంగా తీర్మానించబడును.

ఫోర్ మెన్/బ్రాంచ్ మేనేజర్
డిస్ప్యూటెంట్ కంపెనీ, ఏలూరు, ఏలూరు జిల్లా

BEFORE THE HON`BLE DEPTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ELURU, ELURU DIST

A.A.C.F.No. 99/2024

Between:

Margadarsi Chit Fund (P) Limited, Eluru Br
.....Petitioner/Disputant

And

Shaik Khasim Shahid And Others
.....Respondents/Opponents

Op2: Venkena Narendra Babu,
S/o. Sambasiva Rao, Hindu, Male,
a/a 42 Years, Occupation: Business, Prop: M/S Anjaniputra Cotton Traders, Eturkuru Road, Ankireddy Palem, Guntur.
R/o D.No: 26-4-26, Opp: Stall Girls High School, Nagarampalem, Guntur.

Op4: Jakka Sivananda Prasad,
S/o J. Ram Mohana Rao, Hindu, Male,
a/a 51 Years, Occupation : Business
Prop: M/S Soma Sekhar Sangam Dairy Parlour, Rythubazar, Chuttugunta, Guntur.
R/o D.No. 85-3-198, 1st lane, Kodanda Ramaiah Nagar, Chuttugunta, Guntur.

పై నెంబరు దావాలో వాదికి రావలసిన బాకీ రాబట్టుకునేందుకు గాను, మీ పై దావా దాఖలు చేసియున్నారు. పై దావాలో మీరు అపోనెంట్స్ అయి ఉన్నారు. మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.24-06-2025 న తేదికి** వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో సదరు దావా మీకు పరోక్షంగా తీర్మానించబడును.

ఫోర్ మెన్/బ్రాంచ్ మేనేజర్
డిస్ప్యూటెంట్ కంపెనీ, ఏలూరు, ఏలూరు జిల్లా

ఐదు నెలలుగా వేతనాలు అందని ప్రభుత్వాస్పత్రి సిబ్బంది

ప్రజాశక్తి-చిలకలూరిపేట

తమకు ఐదు నెలలుగా వేతనాలు అందలేదని పట్టణంలోని ప్రభుత్వాస్పత్రి పారిశుధ్య సిబ్బంది వాపోతున్నారు. తాము మొత్తం 53 మందిమి పని చేస్తున్నామని, పలు వార్డులను శుభ్రం చేయడంతోపాటు సూదులు తీసేయడం, రక్తపు మరకలను తుడవడం, ఇతర పనులు చేస్తున్నామని, నెలకు రూ.11,850 ఇస్తుండగా ఐదు నెలలుగా అవి జమకాలేదని అంటున్నారు. వీటిని సత్వరం విడుదల చేయడంతోపాటు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పిఎఫ్, ఇఎస్ఐ, గ్రాడ్యుటీ, పెన్షన్ తదితర సదుపాయాలనూ అమలు చేయాలని కోరారు.

రైతుసేవ కేంద్రంలో ఇకెవైసి చేయించుకుంటున్న రైతులు

అన్నదాత సుఖీభవ కోసం
రైతులకు ఇకెవైసి కష్టాలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రైతుసేవ కేంద్రాల వద్ద ఇకెవైసి కోసం రైతులు పడిగాకులు పడుతున్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు రూ.20 వేల పెట్టుబడి సాయాన్ని వారి ఖాతాల్లో నగదు జమ చేసేందుకు ప్రభుత్వం బయోమెట్రిక్ ఇకెవైసిని తప్పనిసరి చేసింది. ఈనెల 20న విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అప్పటిలోగా ఇకెవైసి చేయించుకోవాలనే నిబంధనలతో రైతులంతా రైతుసేవ కేంద్రాల వద్ద బారులుదీరారు. వృద్ధులకు వేలి ముద్రలు తీసుకోకపోవడంతో వారు ఆందోళన పడుతున్నారు.

జగన్ పర్యటనను అడ్డుకుంటాం : కూటమి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి రెంటపాళ్ల పర్యటనను అడ్డుకుంటామని టిడిపి నాయకులు ప్రకటించారు. సత్తెనపల్లిలోని రఘురామ్ నగర్ ప్రజావేదికలో కూటమి పార్టీల నాయకులు సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెంటపాళ్లకు చెందిన వైసిసి నాయకుడు, ఉపసర్పంచ్ నాగమల్లేశ్వరరావు ఎన్నికల ఫలితాలపై బెట్టింగులు పెట్టారని, అప్పులతో ఆత్మహత్య చేసుకున్నాడని, అయినా దాన్ని రాజకీయ చేసేందుకు వైసిపి పూనుకుందని విమర్శించారు. అందుకే తాము జగన్ పర్యటనను అడ్డుకుంటామన్నారు. రౌడీషీటర్లకు వైసిపి నాయకులు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు ఎ.మరేశ్వరరావు, కూటమి నాయకులు వై.రామస్వామి, బి.వందనాదేవి, రామచంద్రరావు, మోహన్‌బాబు పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌కు 16 అర్జీలు

ప్రజాశక్తి - పెదకూరపాడు

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు 16 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ ధనలక్ష్మి తెలిపారు. ఇళ్ల స్థలాలు కావాలని 10 మంది మహిళలు విన్నవించగా పొలం కొలతల కోసం నాలుగు దరఖాస్తులు, తల్లికి వందనం ఇప్పించాలని ఒకరు, వితంతు పింఛను కోసం ఒకరు అర్జీనిచ్చారని తెలిపారు. వీటిని సంబంధిత అధికారులకు సిఫార్సు చేస్తామని చెప్పారు.

సత్తెనపల్లిలో మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు ఇస్తున్న కార్మికులు

నరసరావుపేటలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారికి నోటీసు ఇస్తున్న ఆశా కార్యకర్తలు

మున్సిపల్ కార్మికులు, ఆశాల సమ్మె నోటీసులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

వచ్చేనెల 9న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను కార్మిక, కర్షకులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు అందరూ జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం.హరిపోతురాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం సిఐటియు సత్తెనపల్లి పట్టణ విస్తృత సమావేశం స్థానిక పుతుంబాక వెంకటపతి భవన్లో జరిగింది. సమావేశానికి సిఐటియు నాయకులు జె.రాజ్‌కుమార్ అధ్యక్షత వహించగా హరిపోతురాజు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మిక హక్కులను కాలరాస్తోందన్నారు. కార్మికుల జీవన స్థితిగతులను మార్చకపోగా మరింత ప్రమాదంలోకి నెట్టేలా, వారిని కార్పొరేట్లకు బానిసనలను చేసేలా విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. లేబర్ కోడ్‌లు అమలైతే కార్మికులకు యూనియన్ పెట్టుకునే హక్కు ఉండదని, పని ప్రదేశంలో వచ్చే సమస్యలను చెప్పుకునే అవకాశం పోతుందని, ఇఎస్ఐ, ఇహెచ్ఎస్ వంటి సౌకర్యాలను పొందే హక్కును హరించే విధంగా లేబర్ కోడ్‌లు ఉన్నాయన్నారు. వీటికి వ్యతిరేకంగా అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు పెద్దఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సందర్భంగా సిఐటియు పట్టణ నూతన కన్వీనింగ్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా జడ రాజ్‌కుమార్, సభ్యులుగా ప్రభుదాసు, ప్రభుకుమార్, రాజశేఖర్, వెంకయ్య, సత్యవతి, సునీత, థామస్, ప్రేమ్‌కుమార్, రమేష్, డేవిడ్ రాజు, షేక్ సైదులు ఎన్నికయ్యారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎన్.ఆనంద్ కుమార్‌కు సమ్మె నోటీసును మున్సిపల్ కార్మికులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వి.చంద్రకళ, సిఐటియు నాయకులు రాజ్‌కుమార్, కార్మికులు వెంకయ్య, రమేష్, సత్యవతి, దుర్గ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆశా వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు వచ్చే నెల 9న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆశావర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శివ కుమారి పిలుపునిచ్చారు. ఈ మేరకు సార్వత్రిక సమ్మెలో ఆశాలు పాల్గొననున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిఎహెచ్ఒ డాక్టర్ బి.రవికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివకుమారి మాట్లాడుతూ 20 ఏళ్లుగా పేద ప్రజలకు ఆరోగ్యసేవలు అందిస్తున్న ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని కమ్యూనిటీ హెల్త్ వర్కర్లగా ఆశాలుగా మార్పుచేయాలని, ఒప్పంద జీఓలు విడుదల చేసి నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని కోరారు. చట్టబద్ధమైన సౌకర్యాలు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో, అనారోగ్యంతో మృతి చెందిన ఆశాలకు రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఏజెన్సీలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా మార్పు చేయాలన్నారు.

నెలకు రెండుసార్లు రుణమేళా : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాలో నెలకు రెండు సార్లు మెగా రుణ మేళా నిర్వహిస్తామని పల్నాడు కలెక్టర్ పి.అరుణ్‌బాబు ప్రకటించారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్‌లో ఒకసారి, నియోజకవర్గ స్థాయిలో ఒకసారి రుణమేళా నిర్వహించి బ్యాంకు రుణాలు సులభంగా పొందడంపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. బ్యాంకులకు అందిన రుణ దరఖాస్తులను అక్కడికక్కడే పరిశీలించి రుణ వితరణ చేపడతామన్నారు. సోమవారం నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో బ్యాంకర్లు, రుణ దరఖాస్తుదార్లతో మెగారుణ మేళా నిర్వహించారు. 338 దరఖాస్తులను పరిశీలించి 50 మంది చిరు వ్యాపారులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున మొత్తం రూ.50 లక్షలు స్వయం సిద్ధ రుణాలు మంజూరు చేశారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకం కింద మరో రూ.32 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ రుణాల కోసం బ్యాంకును మాత్రమే ఆశ్రయించడం అన్ని విధాలా శ్రేయస్కరమన్నారు. వివిధ రకాల డాక్యుమెంట్లు సమర్పించడం సాధ్యం కాదని, రుణం పొందడం ఆలస్యం అవుతుందనే ఆలోచనలతో చాలా మంది బ్యాంకులకు బదులుగా బయట వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు డబ్బులు తెచ్చుకుని రుణ భారంతో సతమవుతున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా అందించే బ్యాంకు రుణాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఎల్‌డిఎం రామ్‌ప్రసాద్, డీఆర్డీఏ పీడీ ఝాన్సీరాణి, యూనియన్ బ్యాంకు ప్రాంతీయ అధిపతి మాధురి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ప్రాంతీయ అధిపతి సుభాష్ పాల్గొన్నారు.

రుణ మంజూరు పత్రాలు అందిస్తున్న ఎంపీ, కలెక్టర్ తదితరులు

37 టీచర్ పోస్టులు ఖాళీ

ప్రజాశక్తి- రెంటచింతల

మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 37 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఎంఈఓ-2 శివనాగేశ్వరావు తెలిపారు. మండలంలో 6 జిల్లా పరిషత్ పాఠశాలలు, 24 ఎలిమెంటరీ పాఠశాలలు, 1 అప్పర్ ప్రైమరీ పాఠశాల ఉన్నాయి. కౌన్సిలింగ్ ద్వారా ఒక టీచర్ బదిలీపై వచ్చినట్లు తెలిపారు.

ఏవో లక్ష్మారెడ్డికి సన్మానం

ప్రజాశక్తి- రెంటచింతల

మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మారెడ్డిని టిడిపి నాయకులు సోమవారం సన్మానించారు. గతంలో ఇక్కడ ఏడు సంవత్సరాల పాటు పని చేసి రైతుల మన్ననలు పొందారని, ఇప్పుడు కూడా అలా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు అబ్బిరెడ్డి, నాయకులు సుమంత్‌రెడ్డి, రామకృష్ణ, ప్రభురాజు పాల్గొన్నారు.

విఆర్‌ఎల వినతులు

ప్రజాశక్తి - అమరావతి

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విఆర్‌ఎలు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. కలెక్టరేట్ వద్ద ఈనెల 25న ధర్నా చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్, మండల గౌరవాధ్యక్షులు బి.సూరిబాబు, విఆర్‌ఎలు రజియా, సువర్ణ, సువార్త, గణేష్, కోటేశ్వరరావు, కరిముల్లా, దినేష్ ప్రేమ్ కుమార్, భూషయ్య, షేక్ జాను పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

విఆర్‌ఎలు తమ సమస్యల పరిష్కారం కోసం తహశీల్దార్ విజయశ్రీకి వినతిపత్రం అందజేశారు. పే స్కేల్ అమలు చేయాలని, అర్హులకు విఆర్‌ఒలుగా ప్రమోషన్ ఇవ్వాలని, ఏళ్ల తరబడి నామినీలుగా పని చేస్తున్న వారిని వీఆర్‌ఎలుగా నియమించాలని, అటెండర్, నైట్‌వాచ్‌మెన్ ప్రమోషన్ కోటాను 20 నుంచి 70 శాతం పెంచాలని, అనధికార విధులను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు జయప్రసాద్, విఆర్‌ఎలు నరసింహారావు, డి.రాజేష్, ఆనంద్ పాల్గొన్నారు.

డయేరియాపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో జూన్ 2 నుండి జులై 31 వరకు చేపట్టిన ' డయేరియాను ఆపండి' క్యాంపెయిన్‌ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ వైద్య ఆరోగ్య శాఖాధికారుల్ని ఆదేశించారు. సోమవారం కలక్టరేట్‌లో అతిసార వ్యాధిని అరికట్టేందుకు రూపొందించిన ప్రచార పోస్టర్లను కలెక్టర్ నాగలక్ష్మీ, జేసీ ఎ.భార్గవ్‌తేజ, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీకుమారి, డిఆర్ఓ ఎన్.ఎస్.కే.ఖాజావలి , ఆర్డిఓ శ్రీనివాసరావు, డియంఅండ్‌హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శ్రావణ్‌బాబుతో కలిసి ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులలో ప్రమాదకరమైన అతిసార వ్యాదిపై ప్రజలకు విస్తత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. డయేరియాపై అవగాహన కల్పించడం ద్వారా ఈవ్యాధిని అరికట్టవచ్చున్నారు. ఇందులో భాగంగా జిల్లాలో 5 ఏళ్లలోపు పిల్లలందరికీ ఉచితంగా రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 14 జింక్ మాత్రలను పంపిణీ చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడా తాగునీరు కలుషితం అవ్వ కుండా చూడాలని అధికారులను కోరారు. అనంతరం అంగన్‌వాడీ చిన్నారులకు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ జింక్ మాత్రలు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ ను అందించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ చిన్నారులకు మాత్రలు అందజేస్తున్న కలెక్టర్

ప్రమాదంలో గాయపడ్డ బాలుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

చికిత్స పొందుతున్న బాలుడు

ఎర్రబాలెంలో ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి వైద్య ఖర్చుల నిమిత్తం మున్సిపల్ కార్మికులు వసూలు చేసిన నగదును సోమవారం అందించారు. ఎర్రబాలెం ఎస్టీ కాలనీలో ఐరన్ గేట్ తలపై పడి రెండు సంవత్సరాల భువనగిరి జగత్ కళ్యాణ్ అనే బాలుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసి రాజధాని లోని ఎర్రబాలెం మున్సిపల్ కార్మికులు రూ.9,400 నగదును వసూలు చేశారు. వసూలు చేసిన నగదును సోమవారం నాడు గాయపడిన బాలుడు జగత్ కళ్యాణ్ తండ్రి భువనగిరి ప్రశాంత్ కు సిఐటియు యూనియన్ నాయకుల ద్వారా అందజేశారు. మానవత దృక్పథంతో తీవ్రంగా గాయపడిన బాలుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన మున్సిపల్ కార్మికులకు సిఐటియు రాజధాని డివిజన్

అధ్యక్షులు ఎం రవి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి టి బాబు ,సూపర్వైజర్ గోపాలకష్ణ యూనియన్ నాయకులు ఓ రామారావు, టి ఆదిలక్ష్మి, కె కోటేశ్వరి, ఎన్ దివ్య, చిన్న, శ్రీను, కొండలు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తల్లికి వందనం వర్తింపచేయాలి

ప్రజాశక్తి - తాడేపల్లి

మున్సిపల్ కార్మికులకు తల్లికి వందనం పథకం వర్తింప చేయాలని యూనియన్ నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పేదల్లో పేదలైన వీరికి పథకం వర్తింపజేయటం ఎంతో న్యాయ సమతమైందని తెలిపారు. సోమవారం తాడేపల్లి కృష్ణుడి గుడి సచి వాలయం మచ్చర్ పాయింట్ వద్ద కార్మికులు నిరసన తెలిపారు. అనంతరం నిర్వహి ంచిన సమావేశంలో నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు మాట్లాడారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులకు అన్ని సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని హామీ ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. ప్రస్తుతం మున్సిపల్ కార్మికులకు పథకాలు లేకుండా చేయడం సరైంది కాదని విమర్శించారు. మున్సిపల్ కార్మికులకు అన్ని పథకాలను

కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో ఎం కామాక్షి, కే నాని, కే సామ్రాజ్యం, శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాడీపేటలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మరమ్మతుల దృష్ట్యా స్థానిక బ్రాడీపేట 14వ అడ్డరోడ్డు నుంచి 18వ అడ్డరోడ్డు వరకు మంగళవారం ఉదయం 8 గంటల నుంచి విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు డిఈఈ ఎన్.గురవయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రవికాంత్‌ను సత్కరిస్తున్న ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు

జిల్లా ప్రజారవాణా అధికారికి ఎస్‌డబ్ల్యూఎఫ్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లా ప్రజారవాణా అధికారి ఎం.రవికాంత్ బదిలీపై నెల్లూరు వెళుతున్న సందర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు సోమవారం ఆర్ఎంను మర్యాద పూర్వకంగా కలిసి వీడ్కోలు తెలియజేశారు. పూలబొకే, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి టీవీజి రవిశంకర్, రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిప్రసాద్ మాట్లాడుతూ ఆర్టీసీలో అరుదైన అధికారి రవికాంత్ అని కొనియాడారు. అన్ని స్థాయిల సిబ్బందిని సమానంగా వారి సొంత కుటుంబ సభ్యులుగా ఆదరించి, సమస్యలను తెలుసుకొని పరిష్కరించేవారన్నారు. ఈ సందర్భంగా రవికాంత్ మాట్లాడుతూ జిల్లాలో పనిచేయటానికి సహకరించిన ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు మురళీకష్ణ, ఆర్.శ్రీనివాసరావు, గోలి సుబ్బారావు, మేరీ, గౌస్, రామాంజనేయులు, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో బొమ్మిడాల కృష్ణమూర్తి దంపతులు

విద్య ద్వారానే సమాజం అభివృద్ధి

ఉపాధ్యాయులకు బొమ్మిడాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం

ప్రజాశక్తి-గుంటూరు

దేశం సర్వతోముఖాబివృద్ధి చెందాలంటే గ్రామీణ ప్రాంత విద్యార్థులు విలువలతో కూడిన విద్యనభ్యసించి సమాజం గర్వపడేలా ఎదగాలని అందుకు ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి అన్నారు. స్థానిక నగరంపాలెం బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి బాలుర వైశ్య హాస్టల్ నిర్వహించిన కార్యక్రమంలో వట్టిచెరుకూరు మండలం, గారపాడులో తమ తండ్రి పేరుతో నిర్వహిస్తున్న బొమ్మిడాల కోటిరత్నం జెడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అభ్యున్నతికి విశేష కృషి చేసి, బదిలీ అయిన ప్రధానోపాధ్యాయులు గాదే వీరభాస్కర వెంకటరావు, ఉపాధ్యాయులు రావెల బుర్రియ్య, స్వామి వెంకటలక్ష్మీ ప్రశాంతి, మర్రెడ్డి బసవ రాజేశ్వరి, ముసునూరు శ్రీలతను కృష్ణమూర్తి, ఆమె సతీమణి లక్ష్మీఅన్నపూర్ణ చేతుల మీదుగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మానం సుభాష్ చంద్రబోస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గుంటి వీరయ్య, తీయగూర కష్ణారెడ్డి, బోనం శ్యామ్ సుందర్ రెడ్డి, మోదుగల రవికష్ణ, ప్రొఫెసర్ వి సింగారావు, ఫౌండేషన్ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

5న జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టు ప్రాంగణాల్లో జులై 5న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లను వినియోగించుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కళ్యాణ్‌చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్ బెంచెస్ ద్వారా సివిల్ కేసులు (పార్టిషన్ సూట్స్, మనీ మేటర్స్, పర్మనెంట్ ఇంజన్షన్ సూట్స్, స్పెసిఫిక్ పెర్ఫార్మన్స్), రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో వారు ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం కొన్ని రాజీ పడదగ్గ ఎక్సైజ్ కేసులు, మోటార్ వాహన ప్రమాద భీమా కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ఎల్ఎఓపి కేసులు, ప్రీ-లిటిగేషన్ కేసులు పరిష్కరించటం జరుగుతుందన్నారు. కావున కక్షిదారులు, పోలీస్‌వారు, స్టేక్ హెూల్డర్స్ అందరు ఈ జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించేలా సహకరించాలని, ఈ జాతీయ లోక్ అదాలత్‌లో ముఖ్యంగా సివిల్ కేసులలో అప్పీల్ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు ఎక్కువగా రాజీ చేసే దిశగా కృషి చేయాలని కోరారు.

రేపు నెలకుదిటి నాగేశ్వరరావు సంస్మరణ సభ

ప్రజాశక్తి - తుళ్లూరు :తుళ్లూరు మండలం దొండపాడు లో బుధవారం నెలకుదిటి నాగేశ్వరరావు సంస్మరణ సభ జరుగుతుందని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు జిల్లాలో తొలి తరానికి చెందిన కమ్యూనిస్టు నాయకుడిగా ప్రజలలో ఎనలేని గౌరవం, గుర్తింపు, ప్రజాదరణ పొందిన ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడు నెలకుదిటి నాగేశ్వరరావని రవి పేర్కొన్నారు. గత 80 సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా నాగేశ్వరరావు స్వగ్రామం దొండపాడులో సంస్మరణ సభ నిర్వహిస్తున్నారని తెలిపారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు జరిగే సంస్మరణ సభలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని రవి కోరారు.

టీబీ రహిత సమాజం అందరి బాధ్యత

ప్రజాశక్తి - తెనాలి

టిబి రహిత సమాజం అందరి సమిష్టి బాధ్యతగా గుర్తించాలని జిల్లా ఉప వైద్యాధికారిణి డాక్టర్ ఇ అన్నపూర్ణ చెప్పారు. స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఎం సి హెచ్ హాలులో సోమ వారం ఏర్పాటు చేసిన టిబి ముక్త భారత్ అభియాన్ ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం, మెడికల్ సిబ్బంది, ఆశా వర్కర్లతో డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ భవిష్యత్తులో టీబీ రహిత దేశంగా భారతదేశం ఉండాలన్నారు. ఆ దిశగా జరుగుతున్న ప్రచారంలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలన్నారు. టీబి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి సుభాష్ రమాదేవి మాట్లాడుతూ రాబోవు మూడు నాలుగు నెలలో విస్తతంగా క్షయ వ్యాధిపై అవగాహన కల్పించి సర్వే చేసి 60 సంవత్సరాలు దాటిన వయోవద్ధులను ,షుగర్ వ్యాధిగ్రస్తులను, పొగ తాగే వారిని, ఆల్కహాల్ తీసుకునే వారిని, గత ఐదు సంవత్సరాలుగా క్షయ వ్యాధికి మందులు వాడిన వారిని, క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులను స్క్రీనింగ్ చేసి, క్షయ వ్యాధి లక్షణాలున్న ప్రతి ఒక్కరికి టెస్ట్ చేయాలని తెలిపారు. జిజిహెచ్ ఆర్ఎంఓ డాక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ హాస్పటల్లో అధునాతన టీబి టెస్ట్ పరికరం అందుబాటులో ఉందని, డిజిటల్ ఎక్స్ రే కూడా అందుబాటులో ఉందని వ్యాధి లక్షణాలు కలిగిన వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని చెప్పారు. క్షయవ్యాధి లక్షణాలను తెలియజేసే పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ వేముల ప్రియాంక ,రక్షిత్, హనోక్, టిబి యూనిట్ సూపర్వైజర్ పి రవికుమార్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ అన్నపూర్ణ

ఐసిడిఎస్ సేవలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి- తాడేపల్లి

ప్రీస్కూల్ విద్యతోపాటు ఐసిడిఎస్ అందించే ప్రతి సేవను మూడు నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లల తల్లిదండ్రులందరూ లబ్ధి పొందాలని టిడిపి మండల కార్యదర్శి కొల్లి శేషు కోరారు. సోమవారం పెనుమాక ప్రాథమిక పాఠశాలలో ప్రీస్కూల్ విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న పిల్లలకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అంగన్వాడి ఉపాధ్యాయులు మధ్య వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కే రెహమాన్ మాట్లాడుతూ పిల్లల పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ శిరోమణి మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు మరియు బాలింతలకు ఐసిడిఎస్ అందిస్తున్న సేవలను వివరించారు. అనంతరం ప్రీ స్కూల్ పిల్లలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. మూడు సంవత్సరాల నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు షేక్ బాజీ, పి జానీ ఖాన్, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆరు నెలలుగా షాపింగ్ కాంప్లెక్స్ గదుల మూత

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ఆరునెలలుగా మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ గదులు మూతపడి ఉన్నాయి. 2014 టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు ముప్పాళ్ల మండల పరిషత్తు కార్యాలయ ప్రాంగణంలో మండల పరిషత్తు కార్యాలయానికి ఆదాయం చేకూరేలా ఐదు షాపింగ్ కాంప్లెక్స్ గదులను నిర్మించారు. ప్రతి నెలామండల పరిషత్తు కార్యాలయానికి 10వేల రూపాయల ఆదాయం చేకూరుతుంది. గత వైసీపీ ప్రభుత్వ వేలం గడువు 2024 డిసెంబరుతో ముగిసి ఆరునెలలు కావస్తున్నా ఇంతవరకు వాటి వేలంపాట నిర్వహించలేదు. దీని వలన మండల పరిషత్తు కార్యాలయం ఆదాయాన్ని కోల్పోతుంది. తక్షణమే మండల పరిషత్తు అధికారులు స్పందించి గదులకు వేలంపాట నిర్వహించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మూతపడి ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ గదులు

నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేయటమే లక్ష్యం

- ఏడాదిలో 2250 మందికి ఉద్యోగాలు
- మెగా జాబ్ మేళాలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల

నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య లేకుండా చూడటమే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నట్లు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక ఎస్వీఆర్ డిగ్రీ కళాశాల నందు ఏపీ స్కిల్ డెవలప్మెంట్, కళాశాల యాజమాన్యం సయుక్తంగా ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాలకు ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. జాబ్ మేళాలో 250 మంది నిరుద్యోగ యువత హాజరుకాగా, 11 కంపెనీల వారు దాదాపు 132 మందిని ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేసి, ఆఫర్ లెటర్స్ ను అందజేశాయి.

ఏడాదిలో 2250 మందికి ఉద్యోగాలు

విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ నియోజకవర్గంలో చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పిస్తామన్నారు. కూటమి పాలనలో గడిచిన ఏడాది కాలంలో మాచర్ల నియోజకవర్గంలో ఐదుసార్లు జాబ్ మేళాలను నిర్వహించి, దాదాపు 3650 మంది నిరుద్యోగులను ఎంపిక చేయగా, 2250 మంది ప్రస్తుతం వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తున్నారని వెల్లడించారు. ఏపీ వ్యాప్తంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో పెట్టుబడుల యజ్ఞం జరుగుతోందన్నారు. ఇప్పటి వరకు రూ. 9 లక్షల కోట్ల పెట్టుబడు ఆకర్షించి, పరిశ్రమల స్థాపన వైపు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆయన వివరించారు. ఎంఎస్ఎంఈ ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు నియోజకవర్గంలో బాటలు పడుతున్నాయన్నారు. సీడ్ ఏపీ, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా చదువుకున్న యువతకు ఉపాధి మార్గాలను చూపడంలో చేస్తున్న కఅషి ప్రసంశనీయమన్నారు. అలానే యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించే దిశగా కృష్ణవేణి జూనియర్, ఎస్వీఆర్ కళాశాలల యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజి రావు, ఎస్వీఆర్ కళాశాల యాజమాన్యం వై. వెంకట్రామయ్య, జి. సుబ్బారావు, సిహెచ్ శ్రీనివాసరావు, జిల్లా ఉద్యోగ కల్పనా అధికారి యం. రవీంద్ర నాయక్, మాచర్ల స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఆర్. కిరణ్ నాయక్, రామంజినేయులు, అంజిరెడ్డి, వీరాంజనేయులు, జానీ బాషా, శ్రీకాంత్, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ నియామక పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే జూలకంటి

హరిత మాచర్లకు కృషి చేయాలి

ప్రజాశక్తి - మాచర్ల :

హరిత మాచర్లకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. వన మహోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక మున్సిపల్ రోడ్డులో ఓ ప్రైవేటు పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. హరిత మాచర్ల - స్వచ్ఛ మాచర్లకు ప్రజలు, అధికారులు తమవంతు పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే జూలకంటి

ట్రెజరి అధికారి కుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి- పెదకూరపాడు

పెన్షనర్ల ఎటువంటి సమస్యలనైన తన దఅష్టికీ వస్తే పరిష్కరించటానికి కృషి చేస్తానని పెదకూరపాడు నూతన ట్రెజరి అధికారి బి.ఆర్.కె. కుమార్ అన్నారు. సోమవారం పెదకూరపాడు ఉప ఖజానా కార్యాలయములో ఉద్యోగ బాధ్యతలు ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా పెన్షనర్లు సంఘం నాయకులు, కార్యాలయ సిబ్బంది ఘనముగా పూల బకే, శాలువాతో సత్కరించారు. సిబ్బంది, సభ్యుల సహకారంతో అన్ని పనులు పూర్తి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో అమరావతి. పెదకూరపాడు పెన్షనర్లు సంఘం అధ్యక్షులు నడకుదురు నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు వై. సుబ్బారావు, మాజీ అధ్యక్షులు జి.కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు, కోశాధికారి యన్. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు వీరయ్య, సభ్యులు అమీర్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

మెడికేర్ ల్యాబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన. మెడికేర్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణను నిర్వాహకులు సయ్యద్ పెదకరీముల్లా, అబిద్ రోషన్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యాగంటి మల్లికార్జునరావు, డాక్టర్ పోట్ల అరుణ కుమారి, టిడిపి నాయకులు యెలినేడి రామస్వామి, దరువూరి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

పాత రోడ్డే ఉంచాలని వినతి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ప్రస్తుతం ఉన్న పాతరోడ్డును మార్చాలని చూస్తున్నారని లక్కరాజుగార్లపాడు దళిత కాలనీ వాసులు తహశీల్దార్‌కు సోమవారం విన్నవించారు. సత్తెనపల్లి మండలం లక్కరాజు గార్లపాడు గ్రామంలో రోడ్డు వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో సత్తెనపల్లి తహశీల్దార్ చక్రవర్తి గ్రామాన్ని సోమవారం సందర్శించారు ఇది వర్గాలతో చర్చించారు. గ్రామ సెంటర్ నుండి కాలనీకి వెళ్లే ప్రస్తుతం ఉన్నరోడ్డును ఆక్రమించి దేవాలయం కట్టాలని చూస్తున్నారని అందువల్లనే రాజశేఖర్ రెడ్డి విగ్రహం వెనుకగా రోడ్డును నిర్మిస్తున్నారని కాలనీవాసులు తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు వివాదంపై దళిత కాలనీవాసులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆర్డిఓ జి.రమణకాంతారెడ్డి ఆదేశాల మేరకు తహసిల్దార్ చక్రవర్తి గ్రామంలో పర్యటించారు.ఇరు వర్గాలతో మాట్లాడి వివరాలు సేకరించారు. ప్రస్తుతం ఉన్న రోడ్డునే సాగిస్తామని తహశీల్దార్ చక్రవర్తి వారికి హామీ ఇచ్చారు.

మాట్లాడుతున్న తహశీల్దార్

పొగాకు, మొక్కజొన్న సాగులో అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - వెల్దుర్తి

పొగాకు, మొక్కజొన్న సాగు విషయంలో నియోజకవర్గంలోని రైతులు అప్రమత్తంగా ఉండాలని మాచర్ల శాసస సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. సోమవారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో ఖరీఫ్ సీజన్‌పై నియోజకవర్గ వ్యవసాయశాఖ అధికారులతో ఎమ్మెల్యే జూలకంటి సమీక్ష నిర్వహించారు. ఖరీఫ్‌లో విత్తే పంటలు, తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు, పొగకు, మొక్కజన్న సాగు విస్తరణపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయశాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. పొగాకు, మొక్కజన్న సాగు చేయాలని అనుకునే రైతులు ప్రాథమిక దశలో మేలైన వంగడాలను ఎంచుకోవాలన్నారు. అలానే కంపెనీలతో ముందస్తు ఒప్పందాలు పకడ్బందీగా చేసుకోవాలని సూచించారు. సేంద్రీయ ఎరువులను వాడేలా రైతులను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడీ జగదీశ్వర్ రెడ్డి, మాచర్ల మండల ఏవో పాపకుమారి, వెల్దుర్తి మండల ఏవో గంగాధర్, రెంటచింతల ఏవో లక్ష్మారెడ్డి, దుర్గి మండల ఏవో అమీర్ రెడ్డి,వ్యయసాయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

సిడిపిఒగా వెంకటరమణ

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు నూతన ఐసిడిఎస్ సిడిపిఓగా ఎస్.వెంకట రమణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వెంకటరమణ పొన్నూరు నుండి క్రోసూరుకు సాధారణ బదిలీల్లో భాగంగా వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహించే ప్రీస్కూల్ కార్యక్రమాల పట్ల తల్లులకు పూర్తి అవగాహన కల్పించాలని అంగన్వాడీ టీచర్లను కోరారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలకు చేర్పించాలని కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తాం అని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు సమయ పాలనా పాటించాలని తనిఖీలకు వచ్చినపుడు వారు ఆయా స్కూళ్లలో ఉండాలని సూచించారు.

'పది' విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేత

ప్రజాశక్తి - యడ్లపాడు

నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు సోమవారం అభినందన సభ ఏర్పాటు చేసి నగదు పారితోషికం అందజేశారు. మండలంలోని 11 జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మరియు బాలికల జూనియర్ కాలేజ్ ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థినికి మొత్తం 11 మంది వెయ్యి రూపాయలు చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా యడ్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన అధ్యాపకురాలు, ప్రిన్సిపల్ జి.విజయభారతి మాట్లాడుతూ దాతలు అందిస్తున్న సహాయం పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మున్ముందు ఫౌండేషన్ మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ముఖ్య అతిథిగా ఎంఈఓ అరుణ్ కుమారి పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయులను నరేంద్ర స్వర్ణకుమారి ఫౌండేషన్ వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ అధ్యక్షురాలు నరేంద్ర సువర్ణ కుమాం, ఉపాధ్యక్షుడు వై.ప్రసాదరావు, డీఈవో శ్యామ్ ప్రణీత్ పాల్గొన్నారు.

పారితోషికం అందుకున్న విద్యార్థినీ విద్యార్థులు

ముప్పాళ్ల తహశీల్ధార్‌గా కె.నగేష్

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ముప్పాళ్ల మండల తహశీల్దార్ గా సోమవారం కె.నగేష్ బాధ్యతలు స్వీకరించారు.ముప్పాళ్ల తహశీల్దార్ గా పనిచేసిన భవానీశంకర్ ఇటీవల ఉద్యోగ విరమణ చేయడంతో ఆయన స్థానంలో గురజాల మండల తహశీల్దార్ గా పనిచేస్తున్న నగేష్ బదిలీ పై ముప్పాళ్ల మండలానికి వచ్చారు.ఈ సందర్భంగా ఆయనకు డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ ప్రసాద్, ఆర్ఐలు, విఆర్వోలు తదితరులు అభినందనలు తెలియజేశారు.

పాలాభిక్షేకం చేస్తున్న లబ్ధిదారులు

చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం

ప్రజాశక్తి - క్రోసూరు

మండలంలోని అందుకూరు గ్రామంలోని సిఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు గ్రామస్తులు సోమవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపియుపి ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 'తల్లికి వందనం' పథకం కింద రూ.13000 విడుదల చేసినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.తిరుమల రెడ్డి, పాఠశాల ఛైర్మన్ డి.కోటీశ్వరి, మాజీ సర్పంచ్ తాళ్ళూరి శ్రీనివాసరావు (వాసు), గ్రామపెద్దలు' వాసిరెడ్డి వెంకట్రావు, శేషగిరి, మురళి, తిరుమల రావు మరియు పాఠశాల ఉపాధ్యాయులు బి.గోవింద్ రెడ్డి, డి. ధర్మారావు, బి. నరసింహారెడ్డి, మదన మోహన, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా దోహదం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

శారీరక, మానసిన ఆరోగ్యానికి యెగ ఎంతగానో దోహదపడుతుందని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి అన్నారు. సోమవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో యోగా అవగాహన ర్యాలీ జరిగింది. వర్సిటీ మెయిన్ గేట్ నుండి ఇండోర్ స్టేడియం వరకు జరిగిన ర్యాలీలో వర్సిటీలోని బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఇన్‌డోర్ స్టేడియంలో కొన్ని ముఖ్య యోగాసనాలు అభ్యాసనం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె. మధుమూర్తి మాట్లాడుతూ రోజువారీ యోగా అభ్యాసం ఆరోగ్యకరమైన జీవన శైలికి, సంపూర్ణ శ్రేయస్సుకు దారితీస్తుంది అన్నారు. వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె.

యోగాసనాలు వేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

గంగాధరరావు మాట్లాడుతూ యోగా ప్రధాన లక్ష్యం ఒక వ్యక్తి మంచి ఆరోగ్యం, మానసిక పరిశుభ్రత మరియు భావోద్వేగ స్థిరత్వాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుందన్నారు. వర్సిటీ రెక్టార్ ఆచార్య రత్న షిలామణి మాట్లాడుతూ ఒక వ్యక్తిలో నైతిక విలువలు మరియు ఉన్నత స్థాయి సాధించటంలో క్రియాశీల పాత్ర పోషించిందన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈనెల 18వ తేదీన వర్సిటీ ప్రధాన క్రీడా మైదానంలో సుమారు 10వేల మందితో యోగాంధ్ర వేడుకలు జరుగుతాయని తెలిపారు. వరల్డ్

రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి

కమ్యూనిటీ సర్వీస్ సెంటర్ కోయంబత్తూర్ వర్సిటీ కోఆర్డినేటర్ ఏ. రాధిక వివిధ యోగా అంశాలలో అభ్యసనం హాజరైన వారి చేత చేయించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, యోగాంధ్ర నిర్వాహకులు ఆచార్య పిపిఎస్ పాల్ కుమార్, దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వెంకటేశ్వర్లు, పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య రామచంద్రన్, రూసా డైరెక్టర్ ఆచార్య ఎస్ మురళీమోహన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య దివ్య తేజ మూర్తి, వసతి గఅహాల చీఫ్ వార్డెన్ లు ఆచార్య మల్లికార్జున, డాక్టర్ మాధవి, వివిధ కళాశాలల చెందిన ప్రిన్సిపాల్ ఆచార్య వీరయ్య, ఆచార్య సురేష్ కుమార్, ఆచార్య సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

యుద్ధోన్మాదంపై నేడు వామపక్షాల నిరసన

ప్రజాశక్తి- తాడేపల్లి

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రపంచంలో వివిధ దేశాల మీద దాడులు చేస్తూ, యుద్ధోన్మాదాన్ని ప్రేరేపిస్తున్నారని సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరక వెంకటేశ్వర్లు, సిపిఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం తాడేపల్లి సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రంప్ అండ చూసుకొని ఇజ్రాయెల్ దేశం, పాలస్తీనా, తాజాగా ఇరాన్‌పై దాడులు చేస్తుందని మండి పడ్డారు. దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీల పిలుపులో మంగళవారం తాడేపల్లి బోసు బొమ్మ సెంటర్లో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు డి.వి.భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ పథకంలో అర్హులు ఇకెవైసి చేయించుకోవాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

వ్యవసాయాధికారి విజయబాబు

అన్నదాత సుఖీభవ పథకంలో అర్హులైన లబ్ధిదారులందరూ ఈనెల 20వ తేదీ లోపు ఈకేవైసీ చేయించు కోవాలని మండల వ్యవసాయ అధికారి ఆర్.విజయబాబు అన్నారు. బదిలీపై వేమురు మండలం నుండి దుగ్గిరాలకు వచ్చిన ఆయన సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హుల జాబితాలో ఉన్న వారందరూ గ్రామస్థాయిలో రైతు భరోసా కేంద్రంలో సంప్రదించాలన్నారు. అయితే లబ్ధిదారులు ఆధార్ నెంబర్తో సరిచూసుకొని రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడి నుంచైన ఈ కేవైసీ చేయించుకోవచ్చునన్నారు. పంట సాగుదా రు హక్కు పత్రం పొంది ఉన్నవారు రెన్యువల్ చేయించుకోవాలని క్రొత్తగా పొందాలనుకుంటున్నా వారు వి ఏ ఏ లేదా వీఆర్వో లను సంప్రదించాలన్నారు ఖరీఫ్‌కు వరి విత్తనాలు కావలసిన రైతులు ఇండెంట్ పెట్టినట్లయితే 12 24, 12 62 రకం వరి విత్తనాలు వారం రోజుల్లో తెప్పించి ఇస్తామన్నారు.

ప్రభుత్వమే ఆప్కాస్‌ను కొనసాగించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రభుత్వమే ఆప్కాస్‌ను కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన్న శంకర్రావు కోరారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసి చిరు ఉద్యోగాలు కల్పించారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం దీని అధ్యయనానికి ముగ్గురు మంత్రుల కమిటీని నియమించిందని, దీనిపై పలు ఉద్యోగ సంఘాలు, పార్టీల నాయకులు రకరకాల వ్యాఖ్యానాలు చేస్తూ వారి జీవితాలతో ఆటలాడటం సరికాదని అన్నారు. కూటమి ప్రభుత్వం వాటన్నిటినీ పటాపచలు చేస్తూ ఆప్కాస్‌ను ఇంకా మెరుగైన విధంగా తీసుకువచ్చి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. తీసుకురాకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

మహిళాభ్యున్నతికి పాటుడిన త్యాగమూర్తి సావిత్రిబాయి పూలే

ప్రజాశక్తి - దుగ్గిరాల

విద్య ద్వారానే స్త్రీకి విముక్తి సాధ్యపడుతుందని బాలికల పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళా ఉన్నతి కోసం పాటుపడిన త్యాగమూర్తి సావిత్రిబాయి పూలే అని పలువురు వక్తలు కొనియాడారు. స్థానిక బాలికల హైస్కూల్లో గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి చుండూరు భాస్కరరావు సహకారంతో ఏర్పాటు చేసిన ఆమె విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్త్రీ జాతికి ఆమె చేసిన సేవలు కొనియాడారు. స్త్రీ విద్యాభివృద్ధికి కృషిచేసి చరిత్రలో నిలిచిపోయారన్నారు. తెనాలి రూరల్ మండల గ్రామం కొలకలూరు చెందిన ప్రసాదం సురేష్ తన తండ్రి మాజీ సర్పంచ్ కీర్తిశేషులు ప్రసాదం భాస్కరరావు జ్ఞాపకార్థం గత సంవత్సరం నూరుశాతం హాజరు పొందిన విద్యార్థినిలు ఒక్కొక్కరికి 2200 చొప్పున ఐదుగురికి ఎన్ఎంఎస్ స్కాలర్‌షిప్పులు పొందిన

హై స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే విగ్రహం

ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు చొప్పున నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు ఎస్ శోభా దేవి మండల విద్యాధికారి కె లక్ష్మీనారాయణ డాక్టర్ ఇజాస్ అబ్దుల్ రహమాన్ ఎం ఏడుకొండలు స్థానికులు మిక్కిలినేని గాంధీ పసుపులేటి గణేష్ కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్‌పై వేధింపులు నియంత్రించాలి

ప్రజాశక్తి - తెనాలి

సీనియర్ సిటిజన్స్‌పై వేధింపులు నియంత్రించాలని ప్రజాసమస్యల పరిష్కార వేదికలో సబ్ కల్టెర్‌కు అసోసియేషన్ నాయకులు సోమవారం వినపత్రం అందజేశారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం 14 అర్జీలు దాఖలయ్యాయి. రెవెన్యూ సమస్యలపై 3, పోలీసు శాఖలో 4, మున్సిపాలిటీ 4, పిఆర్, సర్వే, పిడిడిఆర్డిఎ కు సంబంధించి ఒక్కో అర్జీ నమోదయ్యాయి. ప్రధానంగా పట్టణానికి చెందిన సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బృందం సబ్ కలెక్టర్ సంజన సింహాకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయో వృద్దులపై దాడులను నిర్ద్వందంగా అన్ని ప్రభుత్వ ఏజెన్సీలు ఖండిచాలని, వయో వృద్దులపై జరిగే బౌతిక దాడుల పట్ల పోలీస్ యంత్రాంగం వెంటనే స్పందించాలని కోరారు. వృద్దుల ఆస్తి, ప్రాణ రక్షణ పట్ల ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.

వినతి పత్రం అందజేస్తున్న సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గుమ్మడి నారాయణ రావు, కావూరి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు పి.వి.రాంబాబు, జాయింట్ సెక్రటరీ అర్.భుజంగ రావు, కోశాధికారి పి.మల్లికార్జునరావు, ఎం.అర్జున్, బోస్, వై.రాధాకృష్ణ, కె.చంద్రమౌళి, ఎస్. వెంకటేశ్వరరావు, ఎస్.మల్లికార్జునరావు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తి న్యాయం చేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి

అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తి న్యాయం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మంగళగిరి నగరంలో గల ఏపీఐఐసీ బిల్డింగ్లోని సిసిఎల్ఏ కార్యాలయంలో ఐఏఎస్ ప్రధాన కమిషనర్ భూ పరిపాలన ప్రత్యేక ప్రన కార్యదర్శి జి.జయలక్ష్మిని కలిసి అగ్రిగోల్డ్ కంపెనీకి చెందిన వివిధ విభాగాలలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భూములను మ్యుటేషన్ చేయాలని వినతి పత్రాన్ని ముప్పాళ్ళ అందజేశారు. ఈ సందర్భంగా ముప్పాళ్ళ మాట్లాడుతూ పేద సామాన్య ప్రజల పక్షాన అంకితభావంతో పనిచేసేటువంటి ఒక ఉత్తమ అధికారి జి జయలక్ష్మి అని ఆయన కొని ఆడారు. ఈ కార్యక్రమంలో

వినపత్రం అందజేస్తున్న నాయకులు

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సిపిఐ గుంటూరు నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్, నియోజకవర్గ అధ్యక్షులు కె.భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

ప్రారంభ దశలో వ్యాధిని గుర్తించినట్లయితే సకాలంలో వైద్య సేవలు అందించి వ్యాధిని నియంత్రించవచ్చునని స్థానిక పిహెచ్సి డాక్టర్ సి.ఇంద్ర అన్నారు. జాతీయ ఎయిడ్స్ కంట్రోల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో జరుగుతున్న సంచార ఎయిడ్స్, సిఫ్లిస్ (చర్మవ్యాధి) గుర్తించే సంచార వైద్య శిబిరం సోమవారం దుగ్గిరాలలోని సిహెచ్‌సి సబ్ సెంటర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 54 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సమగ్ర ఆరోగ్య సంచార కేంద్రం కౌన్సిలర్ షేక్ సంధాని భాష మాట్లాడుతూ గతంలో కన్నా హెచ్ఐవి కేసులు చాలావరకు తగ్గాయి అన్నారు. వైద్య పరీక్షలు చేయించుకునేందకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నీషియన్ కె.కిరణ్ కుమార్, సిబ్బంది పి.స్వాతి, వి.బుజ్జి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

195వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

తమకు న్యాయంగా రావాల్సిన బకాయిల కోసం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 195వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సిఐటియు నాయకులు దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ ప్రారంభించారు. దీక్షలలో ఈ సారమ్మ, టి.దుర్గా భవాని, ఎం.శివకుమారి, షేక్ ఇమాంబీ, కె.హగ్గయ్యలు కూర్చున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో షేక్ ఇస్మాయిల్, ఆరిఫ్, షైక్ బాషా, వై.సాంబశివరావు దంపతులు, డి.మాణిక్యరావు దంపతులు, మల్లె. గురవయ్య దంపతులు, షేక్ ఖాసిం పాల్గొన్నారు. అనంతరం యూనియన్ కార్యాలయంలో కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించారు.

విధులు చేపట్టిన సిఐ వీరేంద్రబాబు

ప్రజాశక్తి - తాడేపల్లి

సిఐ వీరేంద్రబాబు

తాడేపల్లి సిఐగా పి.వీరేంద్రబాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు విధులు నిర్వర్తించిన సీఐ బత్తుల కళ్యాణ్ రాజు బదిలీ కావడంతో ఆయన స్థానంలో వీరేంద్ర బాబు నియమితులయ్యారు. గతంలో తాడేపల్లి ఎస్సైగా విధులు నిర్వహిం చిన అనుభవంతో పాటు ఫిరంగిపురం, పట్టాభిపురం సీఐగా విధులు నిర్వహించిన వీరేంద్ర బాబు తాడేపల్లి సీఐగా రావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

బాధ్యతలు చేపట్టిన వ్యవసాయాధికారి

ప్రజాశక్తి - కొల్లిపర

ఎన్.శ్రీనివాస్‌రెడ్డి

కొల్లిపర మండల వ్యవసాయ అధికారిగా ఎన్.శ్రీనివాస్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీనివాసరెడ్డి పిడుగురాళ్ల మండలంలో వ్యవసాయ అధికారిగా పనిచేస్తూ బదిలీపై కొల్లిపర మండలం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవకి సంబంధించి ఈ కేవైసీ చేయించుకోవాలని, మండల వ్యవసాయ కార్యాలయంలోనూ అన్ని గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలను ఈకేవైసీ చేస్తున్నారని తెలిపారు. కావున రైతులు చేయించుకోవాలన్నారు. రైతు సేవా కేంద్రాల్లో పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, అవసరమైన వారు తీసుకోవాలని ఆయన తెలిపారు.

ఆర్‌విఆర్ జెసి అధ్యాపకునికి డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభా గంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న గోపు వీరాంజనేయులుకు బెల్గాం, విశ్వేశ్వరయ్య టెక్నాలాజికల్ యూనివర్సిటీ డాక్టరేట్ అందజేసింది. వీరాంజనేయులు 'పెర్ఫార్మెన్స్ ఎవల్యూషన్ ఆఫ్ కంట్రోల్ స్ట్రాటజీస్ ఫర్ మైక్రో గ్రిడ్' అనే అంశంపై విశ్వేరయ్య యూనివర్సిటీకి చెందిన డాక్టర్ ఎంఎస్ నాగరాజ్ పర్యవేక్షణలో పరిశోధన చేశారన్నారు. ఈ సందర్భంగా కళాశలలో పిహెచ్‌డి కలిగిన స్టాఫ్ 162 మంది ఉన్నారని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. వీరాంజనేయులకు కళాశాలకు సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, తదితరులు అభినందనలు తెలిపారు.

విజ్ఞాన్స్ విద్యార్థి ఈశ్వర్‌కు పీహెచ్‌డీ

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగం విద్యార్థి పగడాల ఈశ్వర్‌కు విజ్ఞాన్స్ యూనివర్సిటీ సోమవారం పీహెచ్‌డీ పట్టా అందజేసిందని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈశ్వర్ 'ఎక్స్‌ప్లోరేషన్ అయాన్- డ్రివెన్ కోఆర్డినేషన్ ఫీచర్స్ ఆఫ్ స్కిఫ్స్ బేస్ లిగాండ్స్ డిరైవ్డ్ ఫ్రమ్ హెటిరో సైకిల్స్ - అప్లికేషన్స్ టువర్డ్స్ ఆర్‌వోపీ అండ్ మెటల్ అయాన్ సెన్సార్స్ ' అనే అంశంపై పరిశోధన చేశాడని తెలిపారు. ఇతనికి వర్సిటీలోని అసోసియేట్ ప్రొఫెసర్ కె.రవికుమార్ గైడ్‌గా వ్యవహరించారన్నారు. ఈ సందర్భంగా ఈశ్వర్‌ను విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

ఈశ్వర్‌ను అభినందిస్తున్న లావు రత్తయ్య

ఆర్‌టిసి జిల్లా అధికారిగా విమల

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎపిఎస్ ఆర్‌టిసి జిల్లా ప్రజా రవాణా అధికారిగా సిహెచ్ .విమల సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఎన్‌టిఆర్ బస్టాండ్‌లోని ఆర్‌టిసి జిల్లా రీజనల్ మేనేజరు కార్యాలయంలో ఆమెకు పలువురు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు గుంటూరులో ప్రజా రవాణా అధికారిగా పనిచేసిన రవికాంత్ నెల్లూరు జిల్లాకు బదిలీ అయ్యారు. రవికాంత్ స్థానంలో విజయవాడ డిప్యూటీ సిఎంఈగా ఉన్న విమల బదిలీపై గుంటూరు వచ్చారు. ఆర్‌టిసిలో ప్రజలకు సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు కృషి చేస్తామని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. గుంటూరు డిప్యూటీ సిఎంఈ కె.సత్యనారాయణ, పర్సనల్ ఆఫీసరు మాలతి, వివిధ డిపోల మేనేజర్లు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కెఎస్ లక్ష్మణరావు, జెవివి నాయకులు

జెవివిలో ప్రజలు భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి-గుంటూరు

శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేస్తున్న జన విజ్ఞాన వేదికలో ప్రజలు భాగస్వామ్యం కావాలని జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. జెవివి సభ్యత్వ క్యాంపెయిన్‌కు సంబంధించి స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో సోమవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో మూఢనమ్మకాలు పారద్రోలి, శాస్త్రీయ ధృక్పదం పెంచేందుకు, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చేందుకు జెవివి పనిచేస్తుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ జెవివిలో సభ్యులు చేరాలని కోరారు. కార్యక్రమంలో టి.జాన్‌బాబు, బి.ప్రసాద్, ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాలరావు, జి.వెంకటరావు, ఎస్ఎం.సుభాని, యశ్వంత్, మనీష్, గురుబ్రహ్మం, ఎం.ఉదయభాస్కర్ పాల్గొన్నారు.

యోగా నిత్యజీవితంలో భాగం కావాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజలు తమ నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవటం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు.జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరుతూ సోమవారం స్థానిక గాంధీ పార్కులో జిఎంసి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం, అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. 21న గుంటూరు ఎన్‌టిఆర్ స్టేడియంలో జరిగే భారీ యోగా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ప్రస్తుత పరిస్తితుల దృష్ట్యా నగరపాలక సంస్థ యోగా సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్.సజిలా, ఎల్ఐడీసి చైర్మన్ పిల్లి మాణిక్యరావు, డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

యోగాసనాలు సాధన చేస్తున్న కమిషనర్, ఎమ్మెల్యే, అధికారులు

ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి - గ్రీవెన్స్‌కు భారీగా అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజలు ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అందించిన ప్రతి పిటీషన్ క్షుణ్ణంగా పరిశీలించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు.సోమవారం కలక్టరేట్‌లో నిర్వ హించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి, జేసీ ఏ.భార్గవ్ తేజ, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీకుమారి, డిఆర్‌ఓ ఎన్.ఎస్.కే.ఖాజావలి, ఆర్డీఓ శ్రీనివాసరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ ప్రజల నుండి 268 ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్ర మంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు అర్జీ అందచేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

స్కూల్స్, హాస్టల్స్‌లో సమస్యలను పరిష్కరించాలి..

విద్యా రంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు షేక్.సమీర్ మాట్లాడుతూ నిర్మాణం పూర్తి అయిన కోడిగుడ్ల సత్రం హాస్టల్‌ను ప్రారంభించి, వెంటనే విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించాలని కోరారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల్లో ఉచిత సీట్లు పొందిన వారికి యాజమాన్యాలు అడ్మిషన్ నిరాకరిస్తున్నాయని, అటువంటి స్కూల్స్‌ను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలు పాటించకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఆయా పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలన్నారు.ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలని, పుస్తకాలు, యూనిఫామ్స్, టై, బెల్ట్, షూ ఇతర పరికరాలు నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల్లోనే విక్రయిస్తున్నారు. అటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు షంషీర్, సుభాని తదితర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

మున్సిపల్ పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులందరికీ ఎలాంటి షరతులు లేకుండా 'తల్లికి వందనం' సహా అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని, ఇంజినీరింగ్ కార్మికుల జీతాలు జి.ఓ నెం:36 ప్రకారం వెంటనే పెంచాలని ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు కోరారు. యూనియన్ నాయకులు కలెక్టర్ గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. చాలీ చాలని వేతనాలతో జీవిస్తున్న మున్సిపల్ కార్మికులకు పథకాలు కూడా వర్తింప చేయకపోవటం సరికాదన్నారు. వెంటనే పథకాలు అమలు చేయాలని కోరారు. అదే విధంగా గత ఏడేళ్లుగా మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు జీతాలు పెంచలేదని, నిత్యావసర సరుకుల ధరలు అనేక రెట్లు పెరిగినా వారి జాతాలు మాత్రం పెరగలేదన్నారు. ప్రభుత్వం స్పందించి జీతాలు పెంచకుంటే ఈనెల 20వ

తర్వాత ఎప్పుడైనా సమ్మె చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షులు పూనేపల్లి శ్రీనివాసరావు, నాయకులు కుంభా శివయ్య, ఎస్.శ్రీనివాసరావు, కె.వెంకటేశ్వరరావు, పవన్, కుమార్, ఆర్ముగం, బాలప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల సమస్య వల్ల తల్లికి వందనం దక్కలేదు

రేషన్ కార్డుల జారీలో సాంకేతిక సమస్యల వల్ల ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న తల్లికి వందనం ఎంతోమంది విద్యార్థులకు అందలేదని సిపిఎం పెదకాకాని మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ తెలిపారు. సోమ వారం గ్రీవెన్స్‌లో బాధిత కుటుంబాలతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ప్రభుత్వం గృహ సర్వే చేసినప్పటికీ దానిని పరిగణనలోకి తీసుకోలేదని, వివాహం జరిగి 10 సంవత్సరాలైనా వారి కుటుంబాలు వేర్వేరుగా ఉన్నా పాత సర్వే లెక్కల ప్రకారం రేషన్ కార్డుల జారీ చేయటం వల్ల కొత్తగా పెళ్లైన వారికి రేషన్ కార్డులు, తల్లికి వందనం పథకం కూడా అందలేదన్నారు. రేషన్ కార్డుల జారీలో సమస్యలు పరిష్కరించి, అర్హులందరికీ కార్డులు, పథకాలు అందించాలని కోరారు. అదే విధంగా పెదకాకానిలో సర్వే నెంబర్ 905 1బి1, 905 1బి2 లలోని ప్రభుత్వ స్థలాలలో 2007 నుండి 304 కుటుంబాలు ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారని వారికి పట్టాలు అందించాలని కోరారు. అనేక సార్లు వినతులు అందించిన ఫలితంగా విద్యుత్ సౌకర్యం, ఇంటి పన్నులు వేశారన్నారు. గతంలో ఎమ్మెల్సీ నిధులతో కెఎస్ లక్ష్మణరావు గ్రావెల్ రోడ్లు వేయించారని, స్థానిక ఎమ్మెల్యే నిధులతో కొన్ని అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం జరిగిందని, ఇంకా కొన్ని రోడ్లు నిర్మాణం చేయాల్సి ఉందన్నారు. కాలనీలో నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని, రోడ్లన్నీ పూర్తి చేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో రాజారమేష్, వి.మల్లేశ్వరి, ఏ.నాగేశ్వరరావు, డి.నాగలక్ష్మి, కె.చిన్న రాఘవయ్య, బి.భూలక్ష్మి, డి.దుర్గాభవాని పాల్గొన్నారు.

వక్ఫ్ భూముల్ని ముస్లిమ్ పేదలకు సంక్షేమానికి వినియోగించాలి..

గుంటూరు నగరంలోని పెద్ద మసీదుకు చెందిన ప్రత్తిపాడు నియోజకవర్గం, కొత్త మల్లాయపాలెంలో 233 ఎకరాలు, గుంటూరు అంజుమన్ ఎ ఇస్లామియాకు చెందిన చిన్న కాకానిలోని 78 ఎకరాల భూమిని ఐటి పార్క్‌కు కేటాయించాలనే ఆలోచన విరమించుకోవాలని వక్ఫ్ పరిరక్షణ వేదిక నాయకులు కోరారు. ఈమేరకు గ్రీవెన్స్‌లో వేదిక నాయకులు కలెక్టర్‌కు అర్జీ అందచేశారు. వక్ఫ్ భూముల అభివృద్ధికి ముస్లిం సమాజం వ్యతిరేకం కాదని, అల్లా పేరుతో ముస్లింల సంక్షేమం, అభివృద్ధి కోసం కేటాయించిన వక్ఫ్ భూముల్ని కార్పొరేట్లకు ధారాదత్తం చేయటం సరికాదన్నారు. వక్ఫ్ భూముల ద్వారా వక్ఫ్ చట్టం ప్రకారం సంస్థకు ఆదాయం తద్వారా పేద ముస్లింలకు ప్రయోజనం చేకూర్చే

చర్యలు చేపడితే ఆహ్వానిస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో వేదిక నాయకులు ఎంఎ చిష్టీ, షేక్.ముస్తాఫా, షేక్.భాషా, షేక్.బాజీ, ఎస్‌డి సమిభాషా, ఎండి. కలీం, అబ్దుల్ జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా రుణాల పేరుతో ఘరానా మోసం

డ్వాక్రా సభ్యులకు తెలియకుండా, తమ డాక్యుమెంట్లతో కోట్ల రూపాయాల బ్యాంకు రుణాలు తీసుకున్న యానిమేటర్ భవ్యశ్రీపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని చౌడవరానికి చెందిన డ్వాక్రా మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి అర్జీ అందచేశారు. గ్రామంలోని సుమారు 25 గ్రూపులు ఏటుకూరు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు నుండి రుణాలు తీసుకుంటూ, క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని, అయితే యానిమేటర్ భవశ్రీ, సిఒ విజయలక్ష్మి తమ వద్ద ఆధార్ కార్డులు, పాన్‌కార్డులు తీసుకొని మాకు సమాచారం లేకుండా నల్లపాడు జిడిసిసి బ్యాంకులో బ్యాంక్ మేనేజర్‌తో కుమ్మక్కై మా పేరుతో రుణాలు తీసుకున్నారన్నారు. సుమారు 35 గ్రూపులు సృష్టించి ఒక గ్రూపునకు 10 లక్షల చొప్పున రుణాలు తీసుకున్నారని తెలిపారు. నాలుగు రోజుల క్రితం కలెక్టరేట్ నుండి ఒక ఆఫీసర్ వచ్చి మీరు రుణాలు చెల్లించట్లేదని అడిగిన తర్వాత అసలు విషయం మాకు తెలిసిందన్నారు. ఈనెల 12న నల్లపాడు స్టేషన్‌లో ఈ మోసంపై ఫిర్యాదు చేశామన్నారు. కావున భవ్యశ్రీ, మెప్మా సిఒ విజయలక్ష్మిపై చర్యలు తీసుకోవాలని, మాకు సంబంధం లేని రుణాలను రద్దు చేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో కొండా వెంకటరమణ, జి.సుబ్బాయమ్మ, పేరేచర్ల వెంకటలక్ష్మి, పి.వెంకటరణ తదితరులు పాల్గొన్నారు.